www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 65 సోమవారం, జూలై 20, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




### ఇవాళ నుంచి ఆగస్టు 3 వరకు నేతలు

# గాంధీభవన్‌కు రావొద్దు

## - పార్టీ ముఖ్యనేతలకు పలు కీలక సూచనలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** ఛైర్మన్, ఇతర పదవుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగే నాయకులకు ఇకపై అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని, సోమవారం నుంచి ఆగస్టు 3తేదీ వరకు ఎవ్వరూ గాంధీభవన్‌కు రావొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్?ఐఆర్? అంశంపై కాంగ్రెస్? పార్టీ నాయకులతో నిర్వహించిన జూమ్? సమావేశంలో పార్టీ నాయకత్వానికి ఎస్?ఐఆర్?పై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : సోమవారం నుంచి పది మంది ఇన్‌ఛార్జి మంత్రులు అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్‌పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని, పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీలు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇన్‌ఛార్జీలుగా ఉన్న చోట ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించడం కాంగ్రెస్ పార్టీకి వచ్చిన కీలక అవకాశమని, ప్రతి నాయకుడు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇప్పటికే 489 సమావేశాలు నిర్వహించినప్పటికీ, వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా చురుకుదనం చూపించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలి : పార్టీ పరంగా ఎస్ఐఆర్ ఇన్‌ఛార్జీలుగా పనిచేస్తున్న నాయకులు పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, ఛైర్మన్లు బీఎల్‌ఓల నివేదికల కంటే బీఎల్‌ఏల నివేదికలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కేవలం బీఎల్‌ఓల నివేదికలపైనే ఆధారపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బీఎల్‌ఏలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నాయకులంతా పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండాలని, హైదరాబాద్‌లోనే ఉంటే పనులు సాగవని స్పష్టం చేశారు. వచ్చే పది రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు.ఎస్ఐఆర్‌పై ఇన్‌ఛార్జి మంత్రులదే బాధ్యత : గాంధీభవన్ బృందం ఎప్పటికప్పుడు బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను పరిశీలించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇన్‌ఛార్జి మంత్రులే పూర్తి బాధ్యత తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారుఈ నెల 30వ తేదీన మరోసారి పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని తెలిపారు..

### రైతులు ఆరుతడి పంటలకే

# మొగ్గు చూపాలి



**కరీంనగర్, జులై 19:** తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎల్‌నినో ప్రభావంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, దాని ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడవచ్చని ఆయన తెలిపారు. కేవలం సాగునీటికే కాకుండా తాగునీటి అవసరాలు తీర్చడంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశము ందని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకుంటే సాగునీటిని యథేచ్ఛగా విడుదల చేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రైతులు పరిస్థితులను ముందుగానే అర్థం చేసుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచి ంచారు. నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకుంటే నష్టాలను గణనీ యంగా తగ్గించుకోవచ్చని రైతులకు మంత్రి సూచించారు.అధికార యం త్రాంగం కూడా అప్రమత్తంగా ఉం డాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా సహా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తేనే ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా కాపాడగలమని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### యువతను రెచ్చగొట్టడం


# మానుకోవాలి



**కరీంనగర్, జులై 19:** రాష్ట్రంలో నిరుద్యోగ నిరసనలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. నిరుద్యోగ యువతను కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 పరీక్షలను ఎందుకు సక్రమంగా నిర్వహించలేక పోయారో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడినందుకు ముందుగా బీఆర్ఎస్ నేతలే యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యోగ నియామకాలు వేగవంతం అయ్యాయని మంత్రి స్పష్టం చేశారు. తాము ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాల భర్తీని పూర్తి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. 'మీ పదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయగలరా?' అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ నిరుద్యోగుల పక్షానే ఉంటుందని, ప్రతిపక్షాల ట్రాప్‌లో పడి యువత తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దనిమంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

### పార్లమెంట్ సమావేశాలకు

# సర్వం సిద్ధం



**న్యూ ఢిల్లీ :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి జరగనున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగనున్న ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం 8 బిల్లులను సిద్ధం చేసింది. ముఖ్యంగా సోమవారమే పార్లమెంట్ ముందుకు రెండు కీలక బిల్లులు రానున్నాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 33 నుంచి 37 కు పెంచుతూ రూపొందించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. వందేమాతరం గేయానికి జాతీయగీతం హోదా కల్పిస్తూ రూపొందించిన బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కేంద్రం కోరింది. మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీకేజీ సహా పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి.

### రాజకీయాలపై కార్టూన్లు చూపే ప్రభావం

# ఎంతో గొప్పది

**హైదరాబాద్ :** రాజకీయ జీవితంలో ప్రతిరోజూ విమర్శలు, ప్రతి విమర్శల మధ్య గడుపుతున్న తమకు ఇలాంటి ఆహ్లాదకరమైన సాహిత్య, కళా వేదికల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కళాకారులు, రచయితలు, కవులు, చిత్రకారులతో మమేకమయ్యే అవకాశాలు అరుదుగా వస్తాయని, అలాంటి సందర్భాలు పాత జ్ఞాపకాలను, ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తాయని చెప్పారు.ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ స్మారకార్థం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డ్స్ 2026 ప్రదానోత్సవ సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలు అందజేశారు. కార్టూన్ విభాగంలో కార్టూనిస్ట్ ఎం. నారు, ఆర్టిస్టు విభాగంలో చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా కార్టూనిస్టుల పాత్రపై మాట్లాడిన కేటీఆర్.. 'ఒక చిత్రం వెయ్యి పదాలతో సమానం' అనే సూక్తిని ప్రస్తావిస్తూ, సమాజం, రాజకీయాలపై కార్టూన్లు చూపే ప్రభావం ఎంతో గొప్పదని అన్నారు. భారతదేశంలో ఆర్.కే. లక్ష్మణ్ వంటి మహోన్నత కార్టూనిస్టులు చూపిన మార్గం చిరస్మరణీయమని, అంతర్జాతీయంగా బిల్ వాటర్సన్ సృష్టించిన క్యాల్విన్ అండ్ హాబ్స్ తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. తెలుగులో ఈనాడు శ్రీధర్, సాక్షి శంకర్ వంటి కార్టూనిస్టుల ప్రతిభను ప్రశంసించారు.ప్రస్తుత పరిస్థితుల్లో మహాత్మా గాంధీ విలువలు, ఆయన చూపిన సిద్ధాంతాల అవసరం దేశానికి మరింత పెరిగిందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. మత విశ్వాసాలు ప్రతి వ్యక్తికి వ్యక్తిగతమైనవేనని, పరస్పర గౌరవంతో ముందుకు సాగడం సమాజానికి అవసరమని పేర్కొన్నారు. జీవితంలో గెలుపు, ఓటములు సహజమని, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు మేలు చేయడమే ప్రజాప్రతినిధుల కర్తవ్యమని కేటీఆర్ అన్నారు. కళను ప్రోత్సహించేందుకు ఇలాంటి అవార్డులు తప్పనిసరి అని పేర్కొంటూ, ప్రతిభావంతులైన యువ కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని చెప్పారు.




# జమ్ముకశ్మీర్‌లో వరద బీభత్సం

# 17 మంది మృతి

**జమ్ముకశ్మీర్:** జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరిలో ఆదివారం కురిసిన భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో కనీసం 17 మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. రహదారులు దెబ్బతినడం, వాగులు ఉప్పొంగడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ, పలు ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన ఢిల్లీ పర్యటనను మధ్యలోనే ముగించుకుని జమ్ముకు తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు.పూంచ్? జిల్లాలోని సురన్?కోట్ తహసీల్ అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. లోయర్? ముర్రా గ్రామంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి ఓ ఇంటిపై పడింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఎనిమిది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రెస్క్యూ సిబ్బంది ఐదుగురి మృతదేహాలను వెలికి తీశాయి. వీరిలో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. అదే తహసీల్‌లోని సంగ్లా గ్రామంలో ఆకస్మిక వరదల ధాటికి మరో ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గల్లంతయ్యారు. సంగ్లా గ్రామంలో ఆకస్మిక వరదల ధాటికి మరో ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది.



### సోనియా, రాహుల్‌ను విమర్శించే

# స్థాయి కేటీఆర్‌కి ఉందా?





**సంగారెడ్డి, జులై 19:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. వారిని విమర్శించేంత నిజాయితీ నీలో ఉందా? అంటూ కేటీఆర్‌ను జగ్గారెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఆదివారం సంగారెడ్డిలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నాడు సోనియా గాంధీ కాళ్లు మొక్కిన కేసీఆర్ కుటుంబం.. నేడు డెత్ డిక్లరేషన్ అనటం సబబా అని నిలదీశారు. కేటీఆర్ కుటుంబానికి నిజాయితీ లేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఇచ్చిన కుటుంబం నాశనాన్ని కోరుకుంటావా? అంటూ కేటీఆర్‌పై నిప్పులు చెరిగారు.సోనియాగాంధీ దయాదాక్షిణ్యాలతో మీ కుటుంబం రాజభోగాలు అనుభవించిందని గుర్తు చేశారు. ఆ విషయాన్ని మర్చిపోయారా? అంటూ కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఉద్యోగాల భర్తీలో కాంగ్రెస్ సర్కారు సక్సెస్ అయిందని అన్నారు. మీరు ఎందుకు ఇవ్వలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు.ఉద్యోగాల భర్తీపై చర్చించే దమ్ము లేక నిరుద్యోగులను కేటీఆర్ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మాట ఇచ్చి నిలుపుకునే కుటుబం సోనియా గాంధీ కుటుంబానిదని.. మాట ఇచ్చి మోసం చేసే కుటుంబం కేసీఆర్‌ది అని జగ్గారెడ్డి అభివర్ణించారు. బీఆర్ఎస్ పార్టీతోపాటు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని జగ్గారెడ్డి చెప్పారు.

### రైతులకు నీళ్లు ఇచ్చేదాక ప్రభుత్వాన్ని

# వదిలిపెట్టం

**సిద్ధిపేట, జులై 19:** కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్ద మోటార్లు ఆన్ చేసి.. రైతన్నకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు వచ్చినవి వచ్చినట్లు కిందకి వదులుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్ధిపేటలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రతి చుక్కని పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒడిసి పడుతుందని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తిడుతున్నారని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు.కేసీఆర్‌ను తిడితే నీళ్లు రావని.. మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని నేతలకు హరీశ్ రావు చురకలంటించారు. రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల ఉసురు పోసుకోవద్దంటూ ప్రభుత్వానికి హితవు పలికారు. నీళ్లు లేకుంటే విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర పరిణామాలకు నీదే బాధ్యత అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్ర భవిష్యత్తును పణంగా పెడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై హరీశ్ రావు నిప్పులు చెరిగారు.భద్రాచలం కొట్టుకుపోతుందంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని అన్నారు. నీళ్లు ఇవ్వడం ఇష్టం లేక ఆయన అలా మాట్లాడుతున్నారని చెప్పారు. వేషాలకు పోవద్దంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అన్ని రిజర్వాయర్లు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 శాతం తెలంగాణకు సాగు నీరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. రైతులకు నీళ్లు ఇచ్చే దాక ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.



# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

- సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- రొంపేడు గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన
- నూతన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం



**భద్రాద్రి కొత్తగూడెం**
ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొంటూ సింగరేణి అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమం గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11కెవి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి ప్రసారం పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు విద్యుత్ లైన్ల ఆధునీకీకరణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ అభివృద్ధి ఉత్పత్తి సామర్థ్యాల పెంపు ఉద్యోగుల సంక్షేమం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. సింగరేణి ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్ బోర్ బావులు పంపుసెట్లు డ్రిప్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్ ఫార్మర్లు వైర్లు అవసరమైన పరికరాలు సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లు ప్రజలకు సేవలం దిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి వనరుల పరిరక్షణ వన్యప్రాణులకు నీటి లభ్యత వ్యవసాయ రంగానికి అవసరమైన చర్యలు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా అధికారులు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఉత్తరతెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సింగరేణి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల సాధనకు కదలాలి







- ఏజెన్సీ చట్టాల పటిష్టంకోసం సమష్టిగా ఉద్యమించాలి
- పోడు సాగుదారులపై దాడులు నిర్బంధాలను ప్రతిఘటించాలి
- అటవీ హక్కులను పరిరక్షణ పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయి
- అఖిలభారత ఆదివాసి మహాసభ ఇంచార్జి అని రాజా

**భద్రాద్రి కొత్తగూడెం:** గిరిజన హక్కుల సాధనకు, ఏజెన్సీ చట్టాల పరిరక్షణకు గిరిజన లోకం ఐక్యంగా కదలాల్సిన అవసరం ఉందని అఖిలభారత ఆదివాసి మహాసభ ఇంచార్జి అని రాజా పిలుపు నిచ్చారు. తెలంగాణ గిరిజన సమాఖ్య(టీజీఎస్) రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ అమరజీవి సోయం రంగులు నగర్ టాను నాయక్ ప్రాంగణంలో ఆదివారం అత్యంత ఉత్సాహంగా రెండో రోజు ప్రతినిధుల సభ జరిగింది. టీజీఎస్ పతాకాన్ని గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాలకుల ప్రజావ్యతిరేక విధానాల వల్ల గిరిజన ప్రాంతాల్లో హక్కులు కాలరాయబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా అడవిని నమ్ముకుని బతుకుతున్న గిరిజన బిడ్డలను భూములకు దూరం చేసే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. పోడు సాగుదారులకు పూర్తి రక్షణ కల్పించే వరకు, గిరిజన సంక్షేమం సిద్ధించే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**గిరిజన హక్కుల రక్షణకు సిద్ధమవ్వాలి..**
ఐక్య ఉద్యమాలతోనే గిరిజన హక్కుల రక్షణ న్యాయం సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ పాలకుల అణచివేత వైఖరిని గిరిజన లోకం ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. గిరిజన భూములపై ఎలాంటి నిర్బంధాలను పెట్టినా సహించేది లేదని అడవిపై సర్వహక్కులు గిరిజనులవేనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా పక్షాన ఉంటూ బలమైన ఉద్యమాలను నిర్మించి గిరిజన బిడ్డలకు పూర్తి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. గిరిజన సమాఖ్య బలోపేతం ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని రాష్ట్ర టీజీఎస్ ప్రధాన కార్యదర్శి అంజయ నాయక్ పేర్కొన్నారు. ప్రతినిధుల సభలో ఆయన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కాలంగా గిరిజన హక్కుల కోసం చేసిన ఉద్యమాలను భవిష్యత్తు కార్యాచరణను నివేదికలో పొందుపరిచామన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాల పంపిణీని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన విద్యా వైద్య రంగాల బలో పేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించి పలు అంశాలపై మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పోలవరం పేరుతో ఆదివాసీల జల సమాధి పోలవరం ప్రాజెక్టు పేరుతో సుమారు రెండు లక్షల మంది ఆదివాసీలను జల సమాధి చేస్తున్నారని తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న అమాయకులను అభివృద్ధి పేరుతో అడవుల నుండి దూరం చేసి సహజ వనరులను కొల్లగొట్టేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మండిపడ్డారు. గిరిజన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్య క్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులు రామ్మూర్తి నాయక్, అంజయ్య నాయక్, సిపిఐ టిజీఎస్ నాయకులు ముత్యా ల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వి. పూర్ణచంద్రరావు, అడుసు మిల్లి సాయి బాబా, భూక్య దస్రు, ఉప్పు శెట్టి రాహు ల్, భూక్య శ్రీనివాస్, సోందే కుటుం బరావు, వెంకట్ రాష్ట్ర జిల్లా నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# పీవీ సింధుకు పల్లపోతు వాసు అభినందనలు

**భద్రాద్రి కొత్తగూడెం**
జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత స్టార్ షట్లర్ పివి.సింధుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హాకీ అసోసియేషన్ చైర్మన్ పల్లపోతు శ్రీనివాసు(వాసు) హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపాన్ ఓపెన్ టైటిల్‌ను గెలిచి తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె ఇంకా భారత క్రీడా రంగానికి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.



# కొత్తగూడెం పాల్వంచ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 14 కోట్లతో దమ్మపేట పాల్వంచ నాలుగు లైన్ల రహదారి విస్తరణకు శంకుస్థాపన

**భద్రాద్రి బ్యూరో**
కొత్తగూడెం పాల్వంచ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దమ్మపేట పాల్వంచ ప్రధాన రహదారిలో జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీ) నిధుల ద్వారా రూ. 14 కోట్ల నిర్మాణ వ్యయంతో సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించే పనులకు రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల సంక్షేమ కార్యక్రమాలను నిరంతరంగా అమలు చేస్తూనే మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. అదే క్రమంలో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతంలో రహదారులు పట్టణ మౌలిక సదుపాయాలు పారిశ్రామికాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా స్థానిక శాసనసభ్యులతో కలిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పాల్వంచతో పాటు అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల ప్రజలు కూడా ఈ రహదారిపై ఆధారపడుతున్నందున అత్యవసరంగా డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ. 14 కోట్లను మంజూరు చేసి నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించా రు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ గురుకుల ఆశ్రమ విద్యాసంస్థల్లో డైట్ ఛార్జీలను పెంచడంతో పాటు రాష్ట్రంలో పారదర్శకంగా సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేషన్ కమిషనర్ సుజా త, స్థానిక సంస్థలకు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# బోరబండలో ఒకే రోజు నలుగురు అదృశ్యం




**వెంగళరావునగర్ :** బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రోజు నలుగురు వ్యక్తులు అదృశ్యమైన ఘటనలు నమోదవడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ మేరకు బోరబండ పోలీసులు నాలుగు వేర్వేరు మిస్సింగ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పీజీ హాస్టల్ నుంచి యువకుడు అదృశ్యం**
చింతల్ ద్వారకానగర్ కు చెందిన గంగాజీ అరవింద్ ఫిర్యాదు మేరకు ఆయన మేనల్లుడు సుమిత్ భరత్ లంకపురె(19)ఎర్రగడ్డలోని పద్మావతి మెన్స్ పీజీ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ నెల 16వ తేదీ రాత్రి తన బ్యాగ్‌తో హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన అనంతరం తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, స్నేహితుల వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. అతని సెల్‌ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ లో ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ఇదే నా చివరి సందేశం అంటూ భర్త అదృశ్యం**
ఎర్రగడ్డ శంకర్‌లాల్ నగర్‌కు చెందిన ఎం.దినేష్ కుమార్(33) కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యతో వాగ్వాదానికి దిగిన అనంతరం ఇంటి నంచి వెళ్లిపోయాడు. కొదిసేపటి తర్వాత తన భార్య ప్రసూనకు ఇదేనా చివరి సందేశం..నేను తిరిగి రాను అంటూ సెల్ ఫోన్‌కు సందేశం పంపినట్లు ఆమె పోలీసులు తెలిపింది. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళకు గురయ్యారు.

**ఇంట్లో నుంచి యువతి కనపించకుండా పోవడం**
ఈఎస్ఐ దవాఖానాలో హెల్పర్‌గా పనిచేస్తున్న షేక్ షోయబ్ ఫిర్యాదు మేరకు, ఆయన భార్య షేక్ జకీరా(19) ఈ నెల 17న ఇంటి నుంచి అదృశ్యమైంది. విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న సమయంలో భార్య కనిపించకపోవడంతో బంధువులు,స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు.

**మానసికి దవాఖానా నుంచి చికిత్స పొందుతున్న వ్యక్తి పరార్**
వికారాబాద్ జిల్లా తాండూర్‌కు చెందిన అబ్బాని జగదీశ్వర్(28) ఎర్రగడ్డ మానసిక దవాఖానాలో చికితిస పొందుతున్నాడు. ఈ నెల 18వ తేదీ రాత్రి దవాఖాన నుంచి పారిపోయినట్లు ఆయన సోదరుడు వినయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దవాఖాన పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. ఈ నాలుగు ఘటనలపై బోరబండ పోలీసులు మిస్సింగ్ కేసులు నమోదు చేసి అదృశ్యమైన వారి ఆచూకీ కోసం గలింపు చర్యలు చేపట్టారు.

# స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధలకు వస్త్రదానం




**బేగంపేట్ :** ఆకలితో అలమటిస్తున్న అన్నార్థులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో అన్నదానం చేసి అనంతరం వస్త్రదానం చేశారు. హైదరాబాద్‌లోని రోడ్ల పక్కన ఉన్నవారికి, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న, అనాధలు, సంచార జాతుల, నిరాశ్రయులను గుర్తించి అన్నదానం చేసి వారికి నూతన బట్టలు అందజేశారు. ప్రతి ఆదివారం నగర ంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అనాధలకు ఇలా అన్న దానం, వస్త్ర దానం చేస్తున్నామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు సంజీవ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్ పావని, రమేష్ పాల్గొన్నారు.

# భారాస "యువ సంగ్రామ సదస్సు" నిరుద్యోగ యువతను మోసం చేసే రాజకీయ నాటకం

**: జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ తీవ్ర విమర్శలు**



**బాలానగర్ జులై 20 ( పీపుల్స్ న్యూస్)**
హైదరాబాద్‌లో భారాస పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువ సంగ్రామ సదస్సు" పూర్తిగా డబ్బుతో నిర్వహించిన రాజకీయ ప్రదర్శన మాత్రమేనని, నిరుద్యోగ యువతను మరోసారి మభ్యపెట్టేందుకు చేసిన ప్రయత్నమని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి తెలంగాణ యువతకు న్యాయం చేయని కేసీఆర్, కేటీఆర్‌లు ఇప్పుడు యువత పేరుతో సభలు నిర్వహించడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికొక ఉద్యోగం" అంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని భారాస ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, లక్షలాది మంది యువత ఆశలను అణచివేసిందని ఆరోపించారు.

**-- పేపర్ లీకేజీలతో యువత భవిష్యత్తు నాశనం....**
భారాస పాలనలో టీఎస్‌పీఎస్సీ, గ్రూప్-1, గ్రూప్-2, ఎస్ఐ తదితర పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువత తీవ్ర నష్టపోయారని మదన్ మోహన్ పేర్కొన్నారు. యువత జీవితాలతో చెలగాటం ఆడిన కారణంగానే టీఎస్‌పీఎస్సీ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వివాదానికి దారితీసిందని గుర్తు చేశారు. అలాగే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి, అందులో కనీసం 30 వేల ఉద్యోగాలు కూడా పూర్తి స్థాయిలో భర్తీ చేయలేదని విమర్శించారు. మిగతా నియామకాలన్నీ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.

**-- 18 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు...**
రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే రెండు లక్షల ఉద్యోగాల క్యాలెండర్ ప్రకటించి, ఇప్పటికే సుమారు 65 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిందని మదన్ మోహన్ తెలిపారు. టీఎస్‌పీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి పారదర్శక నియామకాల దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, యువతలో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పరీక్షల నిర్వహణ జరుగుతోందని పేర్కొన్నారు.

అలాగే భారాస పాలనలో విశ్వవిద్యాలయాలకు సరైన నిధులు లేక విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, హాస్టళ్లలో విద్యార్థులు కనీస సౌకర్యాలు కూడా లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" వంటి కార్యక్రమాల ద్వారా విద్యారంగంలో మార్పులు తీసుకొస్తోందని చెప్పారు.

**-- "యువ సంగ్రామ సదస్సు"పై తీవ్ర విమర్శలు**
భారాస నిర్వహించిన యువ సంగ్రామ సదస్సులో పాల్గొన్న వారిలో నిజమైన నిరుద్యోగ యువత కంటే పార్టీ కార్యకర్తలే అధికంగా ఉన్నారని, వారిని బస్సుల్లో తరలించి సభను విజయవంతమైనట్లు చూపించే ప్రయత్నం చేశారని మదన్ మోహన్ ఆరోపించారు. కేటీఆర్ ఉద్యోగాల గురించి మాట్లాడే ముందు, భారాస పాలనలో నిరాశతో ఆత్మహత్యలు చేసుకున్న నిరుద్యోగ యువత కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**-- భారాసకు కాంగ్రెస్ పార్టీ సవాల్.....**
భారాస నాయకులు యువత ముందు బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ సవాల్ విసిరింది. పదేళ్లలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారు? ఎన్ని పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి? నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదు? అనే అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలని మదన్ మోహన్ డిమాండ్ చేశారు.

**-- యువతకు కాంగ్రెస్ భరోసా...**
యువతను రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి రావాలనే భారాస ప్రయత్నాలను తెలంగాణ యువత తిప్పికొడుతుందని మదన్ మోహన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు, మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఆర్.టి.ఏ మెంబర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ అజయ్, కాంగ్రెస్ యూత్ నెంబర్ శశాంత్.



**కీసర, (జూలై 19):-** కీసర జిహెచ్‌ఎంసి పరిధిలోని అంతయపల్లి లోని ఎస్ ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆర్.టి.ఏ.మెంబర్ భీమీడి సాయిపాల్ రెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొని జైపాల్ రెడ్డి ని శాలువతో సన్మానించారు బోడుప్పల్ మాజీ మేయర్, తూముకుంట 300ల వార్డు కాంగ్రెస్ యూత్ మెంబర్ శశాంత్ తెలిపారు. అనంతరం వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు పార్టీ శ్రేయస్సు కోసం మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ రాయుళ్లపై హెచ్-ఫాస్ట్ యాక్షన్ షురూ! - ఆహార కల్తీకి పాల్పడిన ఆరుగురు అరెస్టు



**సికింద్రాబాద్,:** కొంతమంది అక్రమార్కులు ఆహార పదార్థాలను విచ్చలవిడిగా కల్తీ చేస్తూ సమాజంపై నిశ్శబ్ద దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో కల్తీ రాయుళ్లపై హెచ్-ఫాస్ట్ కొరడా ఝులిపించింది. ఈ మేరకు నగరంలోని బహదూర్?పురా, కిషన్‌బాగ్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, బేగంబజార్‌లో హెచ్-ఫాస్ట్ సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆహార కల్తీకి పాల్పడుతున్న ఆరుగురు వ్యాపారులను అరెస్టు చేశారు.వాడిన నూనెలే పదేపదే వినియోగిస్తూ : అధికారుల తనిఖీలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహారపదార్థాలు తయారు చేస్తున్నట్లుగా గుర్తించారు. వాడిన నూనెను పదేపదే వాడుతూ, ప్రమాదకర రంగులు కలుపుతున్నట్లు తనిఖీల్లో బయటపడింది. ఆహారం తయారీలో గడువు తీరిన పదార్థాలను నిర్వాహకులు వాడుతున్నట్లుగా గుర్తించారు. ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ గుర్తింపు లేకుండానే వ్యాపారాలు చేస్తున్నారు. కల్తీ ఆహారంపై టోల్?ఫ్రీ నంబర్? 87126 61212కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.ఆహార కల్తీపై కఠిన చట్టం : ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని శనివారం జరిగిన సమావేశంలో అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు తదితర ఆహార పదార్థాలు కల్తీమయం కావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై ఎంసీహెచ్‌ఆర్డీలో రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లను త్వరగా మగ్గించేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.ఆహార పదార్థాల కల్తీపై సమీక్ష : ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడటం కారణంగా పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకునేందుకు విదేశాలు నిరాకరిస్తున్నాయని వివరించారు. మార్కెట్?లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో అధిక ధరలకు అమ్ముతున్నారని, అయితే అవి ఆర్గానిక్? ఉత్పత్తులేనని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవని అధికారులతో సమీక్ష సందర్భంగా రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారుల సీఎం ఆదేశించిన విషయం తెలిసిందే. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు గా ఆయన తెలిపారు.

# రామప్పను సందర్శించిన ఐపీఎస్ అధికారి







**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూలై 19 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని ఆదివారం ఏఎస్పి సాయి శివైన్ ఐపీఎస్ సందర్శించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఏస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలీసులు బద్రు, శ్రీకాంత్, దశరథ్ దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యం.. సైనికుడిలా కృషి చేస్తాం: తుంగతుర్తి రవి

**- మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం**

**మేడిపల్లి : జూలై 19 (పీపుల్స్ న్యూస్)** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఆదివారం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ (మేడిపల్లి)లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి జలేందర్ రెడ్డి, పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్ఠానం తప్పకుండా గుర్తిస్తుందని తెలిపారు. పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎప్పుడూ దించకుండా పార్టీ కోసం నిరంతరం పోరాడామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు, అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా కాంగ్రెస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున నాయకులు చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని భావించామని, అయితే కొందరు నాయకులు పార్టీ ఆదేశాలను పట్టించుకోకుండా కేవలం పదవుల కోసం మాత్రమే పనిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. తనలో ఏవైనా లోపాలు ఉంటే నిర్భయంగా చెప్పాలని, వాటిని సరిదిద్దుకునేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తుంగతుర్తి రవి స్పష్టం చేశారు. పార్టీ అంటే ఒక పెద్ద కుటుంబమని, అందరూ కలిసి పనిచేసినప్పుడే విజయం




సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తమపై ఎలాంటి కుట్రలు జరిగినా సహించబోమని, పార్టీ క్రమశిక్షణను దెబ్బతీసే చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే డివిజన్ స్థాయి పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్త వివరాలను పార్టీ అధిష్ఠానానికి పంపిస్తామని చెప్పారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి అందరూ ఐక్యంగా కృషి చేసి మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని ఘన మెజార్టీతో గెలిపించడమే తమ లక్ష్యమని తుంగతుర్తి రవి అన్నారు. ఈ సమావేశంలో కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ఎస్‌యూఐ, మహిళా విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువత, కమిటీ సభ్యులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ప్రత్యేక అధికారుల నియామకం




**హైదరాబాద్ :** ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో ఎదురయ్యే ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఐఏఎస్ అధికారులను( ) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు 10 మంది ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా ) నియమించింది. ఉమ్మడి హైదరాబాద్ జిల్లాకు జయేష్ రంజన్, రంగారెడ్డి జిల్లాకు వికాస్ రాజ్, కరీంనగర్ జిల్లాకు బెనహర్ మహేశ్ దత్తా ఎక్కా, మెదక్ జిల్లాకు ఏ వాణి ప్రసాద్‌ను నియమించింది. నిజామాబాద్ జిల్లాకు యోగితా రాణా, నల్గొండ జిల్లాకు హరి చందన దాసరి, ఆదిలాబాద్‌కు ఇలాంబర్తి, వరంగల్‌కు ఎ.శ్రీదేవిసేన, మహబూబ్‌నగర్‌కు వి.పి గౌతమ్, ఖమ్మం ఉమ్మడి జిల్లాకు అనుదీప్ దురిశెట్టిని ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రత్యేక అధికారులు ఉమ్మడి జిల్లాలో పర్యటించి అక్కడ నెలకొన్న వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, రిజర్వాయర్లలో నీటి మట్టాలు, తాగు నీరు, భూగర్భ జలమట్టాలు, వ్యవసాయ సాగు, విద్యుత్ సరఫరా వివరాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈనెల 20 వ తేదీన అన్ని జిల్లాలో ఇన్‌చార్జి మంత్రుల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేసింది.

# గాంధీనగర్ లో మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు






**కుత్బుల్లాపూర్ , జూలై 19 (పీపుల్స్ న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సహకారం తో స్వామి వివేకానంద యువజన సంఘము అధ్యక్షులు జల్దా లక్ష్మి నాధ్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ బాల కోటి రెడ్డి, క్లబ్ అధ్యక్షులు చక్రవర్తి రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు వెంకట్ రెడ్డి, అభిషేక్, డాక్టర్ సుబ్బారావు,ఠాగూర్స్ స్కూల్ కరెస్పాండంట్ బండారి సాయి కుమార్ లు హాజరై ముందుగా మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరు తమ వంతు మొక్కలు నాటాలన్నారు. అనంతరం రెడ్రాక్స్ విద్యార్థులతో గాంధీనగర్లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించి ప్రజలకు మొక్కల వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ, సంధ్య, వాసి లక్ష్మి రెడ్డి,శ్రీనివాస్, బిక్షపతి,రాజి రెడ్డి, నవీన్,నాగరాజ్, సాయి, మణికంఠ, ఆనంద్, సంపత్ ,రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క మేయర్ సీట్‌లో సగం స్థానాలు గెలిచి చూపించండి.



**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి ఐదేళ్ల గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగియడంతో గ్రేటర్ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లిందని తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) , సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా విభజిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది.జీహెచ్ఎంసీకి ఈ ఏడాది చివరలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. కాగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠాలు గెలుపుపై ఆ పార్టీ ఇస్తున్న స్టేట్‌మెంట్స్‌పై బీజేపీ బహిష్కృత నేత రాజాసింగ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీడియాలో కానీ, మీటింగ్‌లో కానీ, పేపర్‌లో కానీ జీహెచ్ఎంసీలో మూడు మేయర్ సీట్లు గెలుస్తామని బీజేపీ స్టేట్‌మెంట్స్‌లు అయితే బాగా వస్తున్నయ్. మూడు కాదు.. ఒక్కటి కూడా కాదు.. ఆ ఒక్క మేయర్ సీట్‌లో సగం స్థానాలు గెలిచి చూపించండి అని రాజాసింగ్ సవాలు విసిరారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి దీనిపై బీజేపీ నేతలు ఎలా స్పందిస్తారనేది చూడాలి.

# ఎంత సెన్స్ ఆఫ్ హ్యూమర్.. నా అభిమాన పొలిటికల్ లీడర్ కేటీఆర్



**హైదరాబాద్ :** కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డు -2026 ప్రదానోత్సవ సభ సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురించి కార్టూనిస్ట్ శంకర్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కార్టూనిస్ట్ శంకర్ మాట్లాడుతూ.. నాకు కూడా ఇప్పటికి ఒక అభిమాన లీడర్ కేటీఆర్. ఒక కార్టూనిస్టుగా అది నేను గర్వంగా చెప్పగలుగుతానన్నారు.ఆ రోజు నేను కేటీఆర్ వస్తే తనను ఆహ్వానించేందుకు ముందు వచ్చిన. కేటీఆర్ కారు దిగి వస్తున్నడు. నా బ్యాగు సంకలో వేసుకుని మెట్లు ఎక్కుతున్నా.. కేటీఆర్ వెనకనే ఉన్నారు. అన్నా నువ్వు ఈ బ్యాగు లేకుంటే బ్యాలెన్స్ తప్పుతవా అన్నరు. నైట్ కూడా అది వేసుకుని పడుకుంటవా అని కూడా అన్నరు. ఎంత సెన్స్ ఆఫ్ హ్యూమర్. ఇంత పెద్ద పొలిటికల్ లీడర్ స్విచాఫ్, స్విచాన్ లాగా.. ఇంట్లోకి పోతే భర్తలాగా.. తండ్రి తగ్గ కొడుకులాగా ఇది ఎట్లా సాధ్యం..? కేటీఆర్ మీద నాకు అభిమానం కూడా పెరిగిందని చెప్పుకొచ్చారు. కేటీఆర్ వ్యక్తిత్వం గురించి కార్టూనిస్ట్ శంకర్ చేసిన ఈ కామెంట్స్ అందరినీ ఆకర్షిస్తున్నాయి.

# రెండో విడతలో అదనంగా 4,347 బీటెక్ సీట్లు



**హైదరాబాద్ :** ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ రెండో విడతలో మరో 4,347 బీటెక్? సీట్లు కలిశాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంతో వాటిని కౌన్సెలింగ్‌లో చేర్చారు. కన్వీనర్, యాజమాన్య కోటా కలిపితే 6,210 సీట్లు కొత్తగా పెరిగాయి. వాటిలో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మొత్తం 54 కళాశాలల్లో కొత్తగా సీట్లు పెరిగాయి. మరో రెండు కళాశాలలకు సర్కారు అనుమతిచ్చింది. కూకట్?పల్లి విలేజ్ లో ఓ కళాశాల ప్రారంభమైంది. చేవెళ్లలో గతం లో ఉన్న కళాశాల మూతపడగా దానికి మళ్లీ తరగతుల నిర్వహణకు అనుమతి ఇచ్చింది. ఈ రెండింట్లో 240 సీట్లు చొప్పున అందుబాటులోకి వచ్చాయి.మొత్తం 32,834 సీట్లు అందుబాటులో : తొలివిడత కౌన్సెలింగ్? తర్వాత మిగిలినవి 27,487 సీట్లుండగా రెండో విడత కౌన్సెలింగ్?కు మొత్తం 31,834 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 17న రెండో విడత మొదలవ్వగా కొత్తగా 2,622 మంది సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు. శనివారం ఉదయం వెబ్? ఆప్షన్ల ప్రక్రియ మొదలవ్వగా తొలిరోజే 27,197 మంది ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వెబ్ ఆప్షన్ల గడువు ఇవాళ అర్ధరాత్రి 12 గంటలకు ముగియనుంది. కొత్తగా వచ్చిన సీట్లకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా అదనంగా కేటాయించారు. అంటే మరో 430 సీట్లు పెరగనున్నాయి.17 బ్రాంచీల్లో కొత్త సీట్లు - వివరాలు ఇలా : కొత్తగా వచ్చిన 4,347 సీట్లు 17 రకాల బ్రాంచీలకు సంబంధించినవని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. వాటిల్లో అత్యధికంగా సీఎస్ఈలో 1,008, ఈసీఈలో 819, సీఎస్ఈలో 672, సీఎస్ఈ (డేటా సైన్స్)లో 378 కొత్తగా చేరాయి. ఇతర కోర్సుల వారీగా సీట్లు ఏఐ అండ్ డేటా సైన్స్(63), ఏఐ అండ్ ఎంఎల్(84), సీఎస్ఈ సైబం సెక్యూరిటీ (126), కంప్యూటర్ సైన్స్ అండ్? ఐటీ(126), సీఎస్ఈ ఐఓటీ (42), ఐటీ (84), బయోటెక్నాలజీ(84), సివిల్ (189), ఈసీఈ-వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ(42), ఈఈఈ(168), అండ్ టెక్నాలజీ(231), మెకానికల్(147), ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్84 సీట్లు కొత్తగా కౌన్సెలింగ్‌లో చేరాయి.ఏటా చివరి నిమిషంలో అదనపు సీట్లు : రాష్ట్రంలో బీటెక్? కొత్త సీట్లపై అటు విద్యార్థులు ఇటు కళాశాల యాజమాన్యాల్లో ఉత్కంఠ నెలకొనగా మరోవైపు విద్యాశాఖ అధికారులు నేరుగా ఎప్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్‌వెబ్‌సైట్లో పెట్టనున్నారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు నేరుగా ఎప్‌సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ వెబ్‌సైట్లో పెట్టనున్నారు. ప్రతి ఏడాదిలో అదనపు సీట్లను చివరి నిమిషంలో ఖరారు చేస్తుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అయోమయంలో పడుతున్నారు. కొత్తగా సీట్లకు అనుమతి ఇస్తున్న విద్యాశాఖ ఏ కళాశాలలో ఏ కోర్సు అదనంగా వచ్చింది? ఏ బ్రాంచిలో సీట్లు పెరిగాయన్న వివరాలు ఇవ్వకుండా ఇప్పటికే ఉన్న సీట్లకు కలిపి కౌన్సెలింగ్?లో చేరుస్తున్నారు. దానివల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఎలాంటి జీవో జారీ చేయకుండానే? : నిబంధనల ప్రకారం కొత్త సీట్లు మంజూరు చేస్తే ప్రభుత్వం కళాశాలలవారీగా సీట్లు పేర్కొంటూ జీవో జారీ చేయాలి. ఆ తర్వాత వర్సిటీలు నిర్వహించి ఆమోదించిన తర్వాతే కౌన్సెలింగ్?లో చేర్చాలి. దానికి భిన్నంగా ముందు కౌన్సెలింగ్?లోకి చేర్చి తర్వాత అంతర్గత ఉత్తర్వులు ఇస్తున్నారన్న విమర్శలు 2-3 ఏళ్ల నుంచి ఉన్నాయి. మరోవైపు అదనపు సీట్లు ఇవ్వాలంటే కళాశాలలను తనిఖీ చేయాల్సి ఉండటంతో విద్యాశాఖ ఆదేశాలతో జేఎన్?టీయూహెచ్?, ఓయూలు శుక్రవారం తనిఖీలు నిర్వహించాయి. ఓయూలో 6 కళాశాలలకు మూడు బృందాలను పంపినట్లు సమాచారం. జేఎన్?టీయూ హెచ్?లో పదుల సంఖ్యలో కళాశాలలున్నాయి.

# ముస్నూరు కాపుల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి



**మంచిర్యాల అర్బన్ :** రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపు సామాజిక వర్గం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్త్ఇన్ హోటల్లో నిర్వహించిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, వారికి తగిన రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పొరేషన్ ద్వారా విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని కోరారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, పార్టీలు, వ్యక్తిగత విభేదాలకు అతీతంగా సమాజ అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జనగణన సర్వే లో మున్నూరు కాపుల సంఖ్యను తక్కువ చూపెట్టారని రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, పట్టణ, గ్రామ స్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించి మున్నూరు కాపుల సంఖ్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మున్నూరు కాపుల కోసం ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలని, హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మేయర్ ధరణి మధుకర్, రాష్ట్ర కార్యదర్శి, ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి గాదె సత్యం, జిల్లా ఇన్‌చార్జి ఇందురి తిరుపతి, జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబులపు శ్రీనివాస్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల నరేష్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సొత్తు మల్లేశ్, రాష్ట్ర కార్యనిర్వాహక తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ దాడిలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త మృతి



**హైదరాబాద్ :** వరంగల్ జిల్లాలో గత రాత్రి పత్తి కుమార్ అనే రౌడీషీటర్ చేసిన పెట్రోల్ దాడిలో తీవ్రంగా గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్త ఆడెపు మహేష్ ఎంజీఎం దవాఖానలో చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే..వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఎన్‌టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు అడుప మహేశ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పటించగా తీవ్ర కాలిన గాయాలయ్యాయి.మహేశ్ బైక్‌పై ఎస్ఆర్ నగర్ నుంచి కోటి లింగాలగుడి మీదుగా ఎన్‌టీఆర్ నగర్‌కు శనివారం రాత్రి 11.30 గంటలకు బయల్దేరాడు. కోటిలింగాల దేవాలయం సమీపంలోకి రాగా గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో అతడు అదే వాహనంపై ఎన్‌టీఆర్ నగర్‌కు చేరుకొని కేకలు వేశాడు. వెంటనే కాలనీ వాసులు వచ్చి కాపాడేందుకు ప్రయత్నించారు. తనను కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే పెట్రోల్ పోసి కాల్చారని చెప్పాడు. వెంటనే అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

# భూత్పూర్‌లోని పౌల్ట్రీఫారంపై ఈగల్ ఫోర్స్ దాడి.

**హైదరాబాద్, జులై 19:** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని పౌల్ట్రీ ఫారంపై ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తయారు చేస్తున్న కిలోకు పైగా అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించి మొత్తం 35 మందిని గుర్తించారు. వారిలో 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 23 మంది పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై క్రైమ్ నెం.20/2026 కేసు నమోదు చేశారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు మలేలా జయప్రకాశ్ గౌడ్‌ను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. 2025లో ఇదే కేసులో అతడు అరెస్టయ్యాడు. ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. అనంతరం బెయిల్‌పై విడుదలై.. మళ్లీ డ్రగ్స్ తయారు చేయడం ప్రారంభించినట్లు ఈగల్ ఫోర్స్ గుర్తించింది. అలాగే ఇదే కేసులో కృష్ణయ్య గౌడ్ కీలక నిందితుడుగా ఉన్నారని తెలిపింది. అతడు కూడా పరారీలో ఉన్నాడని పేర్కొంది. అతడు పలుమార్లు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడని వెల్లడించింది.తాటి కల్లులో కల్తీ కోసం ఈ అల్ప్రాజోలం తయారు చేస్తున్నట్లు ఈ దర్యాప్తులో నిందితులు వెల్లడించారని ఈగల ఫోర్స్ తెలిపింది. పౌల్ట్రీ పారంలో ఈ అల్ప్రాజోలం తయారీ యూనిట్‌ను ధ్వంసం చేసింది. ఇక పరారీలో ఉన్న వారిలో రసాయనాల సరఫరాదారులు, వ్యాపారులు కూడా ఉన్నట్లు గుర్తించింది. జీడిమెట్ల, ప్రశాంత్‌నగర్, ఫతేనగర్, బాలానగర్ ప్రాంతాల నుంచి ఈ రసాయనాల సరఫరా చేసినట్లు కనుగొంది. డ్రగ్స్ తయారీకి అవసరమైన రసాయనాలు సరఫరా చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఫోర్స్ వివరించింది.

# తరగతుల వారిగా ట్యూషన్ ఫీజు వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి




**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసే పనిలో ఉంది. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఒక ఆదేశం జారీ చేశారు. దీని ప్రకారం పాఠశాలలు ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2026-27) సంబంధించిన తరగతుల వారీగా వసూలు చేసే ట్యూషన్ ఫీజు వివరాలను తమ నోటీసు బోర్డులు, వెబ్‌సైట్‌లలో తప్పనిసరిగా ప్రదర్శించాలి. అలాగే 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన వార్షిక పరిపాలనా నివేదికలు చార్టర్డ్ అకౌంటెంట్ ధృవీకరించిన ఆడిట్ నివేదికలను, ఈ నెల 30వ తేదీలోపు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు.సమర్పించకపోతే షోకాజ్ నోటీసులు : ఉమ్మడి రాష్ట్రంలో 1994 జనవరి 1న జారీ చేసిన జీవో నం.1 ప్రకారం పాఠశా లలు ఏటా విద్యాశాఖకు ఆడిట్ నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఇన్ని సంవత్సరాలు విద్యాశాఖ వాటిని అడగలేదు. అలాగే పాఠశాలలు కూడా సమర్పించలేదు. ఇప్పుడు వాటిని సమర్పించాలంటూ అధికారిక ఆదేశాలు జారీ కావడం గమనార్హం. గడువులోగా నివేదికలు సమర్పించకపోతే సంబంధిత పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకోవాలని నవీన్ నికోలస్ ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులకు స్పష్టం చేశారు.ఇప్పుడే ఎందుకు? : రాష్ట్రవ్యాప్తంగా 12,000 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చాలా పాఠశాలలు ఏటా ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతున్నాయని, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఈ ఫీజులను నియంత్రించేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వం రెండేళ్ల క్రితమే నిర్ణయించింది. రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపును ప్రతిపాదిస్తూ ఏడాదిన్నర క్రితమే ముసాయిదా బిల్లును సిద్ధం చేశారు. ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించేందుకు ఈ ముసాయిదాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరిలో ఆదేశించారు. కానీ అది ఇంకా కార్యరూపం దాల్చలేదు.2027-28 నాటికి ఫీజు నియంత్రణ చట్టం : ఇటీవల ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ అధికారులతో ఫీజు నియంత్రణపై చర్చించి ప్రస్తుత ఫీజు వివరాలతోపాటు ఇతర సంబంధిత సమాచారాన్ని సేకరించాలని ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా తరగతుల వారీగా ఫీజు వివరాలను ప్రదర్శించాలని ఆడిట్ నివేదికలను సమర్పించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ముసాయిదా బిల్లుపై ప్రజల అభిప్రాయాలను సేకరించి మంత్రివర్గంలో చర్చించిన తర్వాత ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## జగన్ క్రెడిట్ చోరీగా మిగిలిపోతారు.. మంత్రి కొండపల్లి సెటైర్లు



**విజయనగరం, జులై 19 :** ప్రపంచంలోనే అత్యాద్భుత విమానాశ్రయాల్లో భోగాపురం ఒకటని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసవ్యాఖ్యానించారు. ఎర్ర బస్సు కూడా లేని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని జగన్ రెడ్డి ప్రశ్నించారని ధ్వజమెత్తారు. ఆయన క్రెడిట్ చోరీగా మిగిలిపోతారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయనగరం జిల్లా పర్యటన ఖరారు నేపథ్యంలో ఆయా ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాంగణాన్ని మంత్రి కొండపల్లి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు, ఎమ్మెల్యే నాగమాధవి, జిల్లా కలెక్టర్ రాంసుం దరరెడ్డి, జిల్లా ఎస్పీ దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయా నిర్మాణ ఖ్యాతి మోదీ, చంద్రబాబు, అశోక్ గజపతి రాజు, రామ్మోహన్ నాయుడుకి దక్కుతుందని తెలిపారు. ఇప్పటికే విశాఖపట్నం, విజయ నగరం, శ్రీకాకుళంలో జాతీయ రహదారులు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రగతికి మూలకారకులైన మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఆర్థిక ప్రణాళికతోనే "సిరి" సంపదలు - మదుపర్ల సందేహాలు నివృత్తి


**తిరుపతి:** తిరుపతిలో జరిగిన సిరి మదుపరుల అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. నగరంలోని ఓ హోటల్లో ఈనాడు సిరి ఇన్వెస్టర్స్ క్లబ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ సంయుక్తంగా సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి నగరవాసులు భారీగా తరలివచ్చారు. ఈ సదస్సుకు హాజరైన ఆర్థిక నిపుణులు ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో పెట్టుబడి అవకాశాలు, క్రమానుగత పెట్టుబడుల ద్వారా ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడం, మ్యూచువల్ ఫండ్ల సాయంతో ఆర్థికంగా స్థిరత్వం సాధించడంపై నగరవాసులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రణాళికలను ఏ విధంగా రచించుకోవాలనే దానిపై పలు సూచనలు చేశారు. పెట్టుబడి అవకాశాలు, మ్యూచువల్ ఫండ్స్‌పై తమకున్న పలు అనుమానాలను నగరవాసులు ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకున్నారుమదుపర్ల సందేశాలు నివృత్తి: ఏఎంఎఫ్ఐ సర్టిఫైడ్ డిస్ట్రిబ్యూటర్లు శ్రీకాంత్‌రెడ్డి, సురేష్ రాయల్‌తో రాజేంద్ర ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు.



పెట్టుబడులు మధ్యలో ఉపసంహరించుకోవడం వల్ల కాంపౌండింగ్ వెసులుబాటు లేకుండా పోతుందని, తద్వారా నష్టపోతున్న విధానాన్ని వివరించారు. సెబీ పర్యవేక్షణలోని పెట్టుబడుల భద్రత, అసెట్ అలకేషన్ తదితర అంశాల గురించి విశ్లేషిస్తూ పలువురు మదుపర్ల సందేహాలను నివృత్తి చేశారు. 68 శాతం పెరుగుదల: తిరుపతిలో ప్రతినెలా మదుపర్లు రూ.55 కోట్లు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడిగా పెడుతున్నారని ఆదిత్యబిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ డిస్ట్రిబ్యూషన్ డెవలప్‌మెంట్ హెడ్ సిద్ధార్థ దమానీ తెలిపారు. ప్రస్తుతం ఇక్కడి నుంచి రూ.7,050 కోట్ల పెట్టుబడులు వివిధ ఫండ్‌లలో కొనసాగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో తిరుపతి 5వ స్థానంలో ఉందన్నారు. గతేడాది కంటే 68 శాతం పెట్టుబడుల వాటా పెరిగినట్లు ఆయన ప్రకటించారు. దేశీయ మార్కెట్ పురోగమిస్తున్నందున మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడులు స్థిరంగా వృద్ధి చెందుతాయని చెప్పారు. "వివిధ వయసుల వారు ఆర్థికంగా స్థిరపడటానికి ఏయే పద్ధతుల్లో పెట్టుబడులు పెట్టాలనే అంశంపై సదస్సులో కూలంకషంగా చర్చించాం. లాంగ్ టర్మ్, మీడియం టర్మ్, షార్ట్ టర్మ్ లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి? వాటి సాధనకు మ్యూచువల్ ఫండ్లు ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయాలపై తిరుపతి వాసులకు పూర్తి అవగాహన కల్పించాం. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి అనూహ్య స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో హాజరైన వారికి ఉన్న ఆర్థికపరమైన సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు" – సురేష్ రాయల్, మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్15 ఏళ్ల కిందట ఓ సినిమాని రూ.20 టిక్కెట్‌తో బాల్కనీలో కూర్చొని చూసేవాళ్లం. కానీ ఇప్పుడు అదే సినిమా మళ్లీ విడుదలైతే రూ.300 పెట్టి చూడాల్సి వస్తోందని ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్, డిస్ట్రిబ్యూషన్ డెవలప్‌మెంట్ జోనల్ మేనేజర్ రాజేంద్ర అన్నారు. డబ్బుకు కొనుగోలుశక్తి తగ్గిపోయినందున ఎక్కువ డబ్బుపెట్టి సేవలు పొందాల్సి వస్తోందన్నారు. మన కొనుగోలుశక్తి పెంచుకోవడానికి పెట్టుబడులే శరణ్యమని తెలిపారు. మన డబ్బు మన కోసం పనిచేస్తేనే ఎదుగుదల సాధ్యమని మదుపర్లకు వివరించారు. 20 ఏళ్లలో అవసరాలు, ఖర్చులను దృష్టిలో ఉంచుకుని క్రమబద్ధమైన పెట్టుబడులు దీర్ఘకాలం పెట్టినప్పుడే లక్ష్యాన్ని అందుకోగలమని రాజేంద్ర వివరించారు.

# మళ్లీ 'కరోనా' కలకలం పెరుగుతోన్న కేసులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు జాగ్రత్త పడాల్సిందే

కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. ఏపీ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కరోనా లక్షణాలతో ఏపీలో నలుగురు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. వారంతా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో మధుమేహం, దీర్ఘకాలంగా స్టెరాయిడ్లు తీసుకుంటున్న వారు, క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్న రోగులు, ఆస్తమా, సీవోపీడీ వంటి వాటితో బాధపడుతున్న వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, వృద్ధులు, గర్భిణుల విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం కనిపిస్తున్న వైరస్ వేరియంట్‌ను గుర్తించేందుకు శాంపిళ్లను పుణె ల్యాబ్‌కు పంపారు. అయితే దీని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. కరోనా ఎండెమిక్ స్థాయిలో ఉండటం వల్ల వ్యాప్తి కూడా తక్కువగా ఉంటుందన్నారు. అప్రమత్తత అవసరం : 'తాజాగా రాష్ట్రాల్లో కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటి వరకు



ఎలాంటి కేసు నమోదు కాలేదు. గాంధీలో భారీ సంఖ్యలో రోగులకు చికిత్స చేసిన అపార అనుభవం ఉంది. ఒకవేళ కేసులు పెరిగితే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిపై కరోనా ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఇలాంటి వారు గుంపుల్లోకి వెళితే మాస్క్ ధరించడం తప్పనిసరి' అని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు తెలిపారు. 'చేతి శుభ్రత పాటించాలి. ఎక్కువ మంది గుమిగూడే చోటుకు వెళ్లకూడదు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. ఏడాదికి ఒకసారి ఫ్లూ, న్యూమోకోకల్ వ్యాక్సిన్లు తీసుకోవాలి. ఇక చిన్న పిల్లలు, వృద్ధులు తప్పకుండా ఈ టీకాలు తీసుకోవడం ద్వారా కరోనా నుంచి రక్షణ ఉంటుంద'ని జాగ్రత్తలు సూచించారు. మరిన్ని జాగ్రత్తలు :రోజూ కనీసం 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. సరైన నిద్ర, నీళ్లు తాగడం, ఒత్తిడి తగ్గించుకోవడం, సమతుల ఆహారంతో వ్యాధి నిరోధక శక్తి తగ్గకుండా చూసుకోవాలి. తీవ్రమైన జ్వరం, నొప్పులు, కడుపులో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరంలో ఆక్సిజన్ శాతం తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్పించాలి. ఆర్ఎఫ్.5 వేరియంట్‌తో కొత్త కేసులు : ఏపీలో జూన్ 26 నుంచి జులై 16 వరకు నాలుగు జిల్లాల్లో 12 కొవిడ్? కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. వేర్వేరు ప్రాంతాల్లో కొవిడ్? కేసులు వెలుగు చూశాయని, ఒకే చోట గుంపుగా బయటపడలేదని స్పష్టం చేసింది. జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పుణె ల్యాబ్‌కు నమూనాలు పంపించగా, వాటిలో నాలుగింటి ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. దానిలో ఒమిక్రాన్ ఆర్ఎఫ్.5 వేరియంట్‌ను గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. సింగపూర్, ఆగ్నేయా యా దేశాల్లో ఈ ఆర్ఎఫ్.5 కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, జులై 19:** బల్లగరువు పర్యటనలో ఇచ్చిన హామీని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. ఇటీవల బల్లగరువు పర్యటన సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామంలో సుమారు కోటి రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, తాగునీటి వసతులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను పూర్తి చేయించారు. గ్రామంలోని చిన్నారులు, మహిళల విజ్ఞప్తి మేరకు రూ.55 లక్షల వ్యయంతో మూడు కొత్త అంగన్వాడీ భవనాలను నిర్మించారు. అలాగే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోరు ఏర్పాటు చేసి, నీటి సరఫరా కోసం పైప్‌లైన్లను నిర్మించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు కూడా మెరుగుపడ్డాయి. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబంపై భూ ఆక్రమణ కేసు



**శ్రీకాకుళం, జులై 19:** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతోపాటు ఆయన కుటుంబ సభ్యులపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు నమోదు చేశారు. సీతారాం, ఆయన సతీమణి వాణితోపాటు వారి కుమారుడు చిరంజీవి నాగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. చాపురంలోని సత్యసాయినగ ర్‌లో రూ. 4 కోట్ల విలువైన భూమిని సీతారాం కుటుంబం నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయిం చుకుందంటూ జులై 15వ తేదీన పోలీసులకు ఫిర్యాదు అందింది. బాధితుడి ఫిర్యాదు ఆధార ంగా వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ ప్రాంతంలో గతంలో సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన అరుణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఆ కుటుంబం రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి యజమాని గోవింరాజులు. అతడి పేరిట 900 గజాల స్థలం ఉంది. ఆయన బతికి ఉండగానే.. మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి.. ఆమదాలవలసలో భూమిని తమ్మినేని సీతారాం కుటుంబం రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఈ నేపథ్యంలో గోవిందరాజులు అల్లుడు కనకలిం గేశ్వరరావు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా తమ్మినేని సీతారాం ఫ్యామిలీపై కేసు నమోదు చేశారు.

# పోలవరం ప్రాజెక్టు పూర్తికి - 43 అంశాలతో చెక్ లిస్ట్

**పోలవరం:** పోలవరం ప్రాజెక్టును 2027 మార్చికి పూర్తిచేసే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మొత్తం 43 అంశాలను గుర్తించారు. వీటి పూర్తికి ఇంకా 8 నెలలే గడువుంది. వీటిలో ప్రధాన డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2 పూర్తిచేయడంలో ఇంకా వివిధ దశలు ఉన్నాయి. డిజైన్లు, అవసరమైన మెటీరియల్ సమీకరణ, స్పిల్ వే సుందరీకరణ, ఎడమ, కుడి కాలువలతో అనుసంధాన పనులు, పోలవరం స్పిల్ వేకు సమాంతరంగా ఎడమ, కుడి గట్టులను కలిపేలా ఐకానిక్ వంతెన, కేబుల్ వంతెన నిర్మించాలి. దీంతోపాటు కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు, ఆ రెండు కాలువల్లో మిగిలి ఉన్న పనులు సహా మొత్తం 43 అంశాలను సూక్ష్మ ప్రణాళికలో పొందుపరిచారు. ప్రధాన డ్యాంలో డిజైన్ల పెండింగ్ అంశాల నుంచి అన్నింటికీ స్థానం కల్పించారు. ఇందులో ప్రధాన డ్యాంతో పాటు అనుబంధ పనుల ప్రణాళిక ఈ విధంగా ఉంది. వీటిలో గ్యాప్ 1, గ్యాప్ 2 డ్యాంల నిర్మాణం పూర్తిచేయడమే అన్నింటికన్నా ముఖ్యమైన లక్ష్యంగా



పెట్టుకున్నారు. గ్యాప్ 2 డ్యాంలో కుడి డ్యాం అబెట్‌మెంట్ పనులకు డిజైన్లు సమర్పించారు. జులై నెలాఖరుకు వీటికి అనుమతులు వస్తాయని భావిస్తున్నారు. ఇదే డ్యాంకు సంబంధించి ప్రస్తుతం ం23.32 మీటర్ల స్థాయి వరకే అనుమతులు లభించాయి. ఆపైన ం53.32 మీటర్ల వరకు డిజైన్లను కేంద్ర జలసంఘానికి సమర్పించారు. ఈ నెలలో వీటి అనుమతులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు గ్యాప్ 2 ప్రధాన డ్యాంలో 80 మీటర్ల చైనేజి నుంచి 1450 మీటర్ల చైనేజి వరకు పనుల తీరుపై అధికారులు సంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుతం ం17 మీటర్ల స్థాయి నుంచి ం23.32 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జులై నెలాఖరుకు గ్యాప్ 2 డ్యాం మొత్తం ఈ స్థాయికి తీసుకొచ్చి ం53.32 మీటర్ల ఎత్తుకు పనులు మొదలు పెట్టాలి. ం23 మీటర్ల స్థాయికి పనులు పూర్తయితే గోదావరి సీపేజీ నీటి నుంచి కూడా పనులకు ఇబ్బంది లేకుండా మిగిలిన పై భాగం సులభంగా చేసుకోవచ్చనేది ఉద్దేశం. గ్యాప్ 1 డ్యాం నిర్మాణం ం33 మీటర్ల వరకు పూర్తయింది. ఆ పై నుంచి ం53.32 మీటర్ల వరకు పనులు చేపట్టారు. ఇది 2027 మార్చి నాటికి పూర్తిచేయాలనేది లక్ష్యం. మరోవైపు ప్రధాన డ్యాం గ్యాప్ 1, 2 పూర్తిచేసేందుకు ఇంకా మెటీరియల్ అవసరం. అంటే 8.75 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి మొత్తమ్మీద అవసరం అనుకుంటే ఇప్పటివరకు 2.66 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 2.54 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం వద్ద సిద్ధంగా ఉంది. కావాల్సిన మట్టిలో జులై నెలాఖరుకు మరో 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి సమీకరిస్తారు. 2027 జనవరి నాటికి 2.05 లక్షల క్యూబిక్ మీటర్లు సిద్ధం చేయనున్నారు. 49.20 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం. ఇప్పటివరకు 8.70 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 13.10 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం క్షేత్రం వద్ద సిద్ధంగా ఉంది. 2026 డిసెంబర్ నాటికి దశలవారీగా మిగిలిన రాయి కూడా సమీకరిస్తారు. గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ : పోలవరం ప్రాజెక్టు ప్రారంభించే సమయానికి గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఐఐటీ రూర్కీ నిపుణులు ఈ ప్రణాళికను ప్రిపేర్ చేస్తున్నారు. 2026 డిసెంబర్‌కు సిద్ధం చేయాలనేది లక్ష్యం. మరోవైపు గ్యాంట్రీ, గేట్లకు సంబంధించి పెండింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరం చివరికి పూర్తిచేస్తారు. గేట్ల నిర్వహణకు స్కాడా వ్యవస్థతో పాటు కంట్రోల్ రూం ఏర్పాటు పనులూ సాగుతున్నాయి. అప్రోచ్ ఛానల్, స్పిల్ ఛానల్ పెండింగ్ పనులతో పాటు పైడిపాక కొండవద్ద గ్యాప్‌ను పూడ్చేయాలని భావిస్తున్నారు. ఈ అంశం పోలవరం ప్రాజెక్టు అథారిటీ పరిశీలనలో ఉంది.

# రాయలసీమకు అసలైన ముద్దుబిడ్డ ఎన్టీ రామారావు

**కర్నూలు, జులై 19:** రాయలసీమ ఉద్యమం చచ్చేది కాదని.. రోజురోజుకూ బలపడుతూనే ఉంటుందని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా తాను సిద్ధమని అన్నారు. నేడు రాయలసీమ ముద్దుబిడ్డపై పోటీ జరుగుతోందని తెలిపారు. రాయలసీమకు అసలైన ముద్దుబిడ్డ ఎన్టీ రామారావు అని ఆయన గుర్తు చేశారు. ఆదివారం కర్నూలులోని టీజీవీ కళాక్షేత్రంలో స్థానిక ప్రముఖ రచయిత పత్తి ఓబులయ్య రచించిన 'సీమ రైతు కన్నీటి వేత' పుస్తకాన్ని మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్‌తో



కలిసి బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతంలోని సంస్కృతిని కొందరు పాడు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమం ఆగదన్నారు. రాయలసీమలో పుట్టడం తన అదృష్టమని చెప్పారు. రాయలసీమలో చారిత్రాత్మక నేపథ్యం ఉన్న చాలా గ్రామాల పేర్లు మారాయని పేర్కొన్నారు. వాటి పేర్ల మార్చాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాయల సీమలో అపారమైన సహజ సంపద, విలువైన ఖనిజాలతోపాటు పవిత్రమైన నదులు కూడా ఉన్నాయని వివరించారు. రాయలసీమకు అన్యాయం జరిగినప్పుడు తాను, టీజీ వెంకటేశ్ గళాన్ని వినిపిస్తామని అన్నారు. ఆసియాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ అని వివరించారు. రాయలసీమ అనేది సెంటిమెంటల్ ఇష్యూ అని తెలిపారు. ఏదో ఓ రోజు రాయలసీమ డిమాండ్ పెరుగుతుందని జోస్యం చెప్పారు. టీజీ వెంకటేష్ తాను ఒకే వేదికపైకి రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. తాము రాయలసీమ నినాదం చేస్తున్నామని.. ఇది ఎంతవరకు వెళ్తుందో తెలియదని అన్నారు. రాయలసీమపై ప్రేమ అభిమానాన్ని ఇద్దరం ప్రజల్లోకి తీసుకెళ్లామని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు.

## అయోధ్య -- కాశీ దివ్య దర్శన యాత్ర తొలి విడతను ప్రారంభించాం

**అనకాపల్లి జిల్లా, జులై 19 :** అయోధ్య -- కాశీ దివ్య దర్శన యాత్ర తొలి విడతను ప్రారంభించామని అనకాపల్లి జిల్లా ఎంపీ సీఎం రమేశ్ (వ్యాఖ్యానించారు. అనకాపల్లి పార్లమెంట్ నుంచి సుమారు 1600 మందిని దివ్యదర్శన యాత్రకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఒక నియోజకవర్గం నుంచి దివ్య దర్శన యాత్రకు తీసుకెళ్లడం ఇదే మొదటిసారని వెల్లడించారు. తనకు ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో దివ్య దర్శన యాత్రకు తీసుకెళ్తున్నామని వివరించారు. భక్తులకు ఉచిత ప్రయాణంతో పాటు వసతి, దర్శనం కల్పిస్తున్నామని ఎంపీ రమేశ్ తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ నుంచి భవిష్యత్తులో మరెన్నో దివ్య దర్శన యాత్రలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహాయం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో ఏపీ అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని చెప్పారు. అనకాపల్లి జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనేక పరిశ్రమలు అనకాపల్లికి వస్తున్నాయని ఎంపీ రమేశ్ పేర్కొన్నారు.

# ‘అయోధ్య ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి’



**అయోధ్య:** రామమందిరానికి భక్తులు సమర్పించిన విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై స్వతంత్ర, సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. నగదు, బంగారం, వెండితో సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల నిర్వహణను పరిశీలించాలని, విచారణ నివేదికతో పాటు ట్రస్ట్ ఖాతాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఆదివారం విడుదల చేసిన లేఖలో, రామమందిరానికి విశ్వాసంతో విరాళాలు సమర్పించిన లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఈ ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. భక్తుల కష్టార్జిత సంపాదనతో ఇచ్చిన కానుకలను ఎలా వినియోగించారో తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని గుర్తు చేశారు.‘ప్రధాని మౌనం సమంజసం కాదు’ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడాన్ని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. ఇంత తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పుడు మౌనం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. జవాబుదారీతనం నిర్ధారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని లేఖలో పేర్కొన్నారు. అలాగే శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆర్థిక లావాదేవీలపై తక్షణమే స్వతంత్ర విచారణ జరిపించాలని రాహుల్?, ఖర్గే కోరారు. నగదు, బంగారం, వెండి రూపంలో వచ్చిన విరాళాల నిర్వహణ తో పాటు ట్రస్ట్ నిర్వహించిన అన్ని ఆర్థిక లావాదేవీలను సమగ్రం గా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.అంతే కాకుండా విచారణ పూర్తైన అనంతరం నివేదికను, ట్రస్ట్‌కు సంబంధించిన ఖాతాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. దీనివల్ల భక్తుల్లో నెలకొన్న అనుమానాలు తొలగుతాయని అభిప్రాయపడ్డారు. రామమందిర విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు జూన్ తొలి వారంలో వెలుగులోకి వచ్చినట్లు కాంగ్రెస్ పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు, ట్రస్ట్‌కు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు రాజీనామా చేసినట్లు లేఖలో ప్రస్తావించింది. ట్రస్ట్ ఫిర్యాదు మేరకు జూన్ 25న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని పేర్కొన్నారు.ట్రస్ట్ ఏర్పాటుపై వ్యాఖ్యలుసు ప్రీంకోర్టు ఆదేశాల మేరకు రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటు విషయాన్ని పార్లమెంట్‌లో ప్రధాని ప్రకటించినప్పటికీ, ట్రస్ట్ సభ్యులను కేంద్ర ప్రభుత్వమే నియమించిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యుల్లో పలువురికి ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, అనుబంధ సంస్థలతో సంబంధాలు ఉన్నాయని తమ లేఖలో పేర్కొన్నారు. ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రభుత్వానికి సన్నిహితుడేనని ఆరోపించారు. హోదా, పలుకుబడితో సంబంధం లేకుండా తప్పు చేసిన వారందరినీ జవాబుదారీగా నిలబెట్టాలని రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంత పారదర్శకంగా, ఎంత వేగంగా స్పందిస్తుందనే దానిపైనే ప్రభుత్వం, ట్రస్ట్ విశ్వసనీయత ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. “భారత ప్రజలు గమనిస్తున్నారు” అంటూ తమ లేఖను ముగించారు.సీసీ టీవీలో దాదాపు 70 అనుమానాస్పద సంఘటనలుఇదిలా ఉండగా రామ మందిర విరాళాల దొంగతనం కేసును విచారిస్తు న్న ప్రత్యేక దర్యాప్తు బృందం, ఏప్రిల్? 27 నుంచి జూన్? 5 మధ్య సీసీటీవీలో దాదాపు 70 అనుమానాస్పద సంఘటనలు ప్రాథమికంగా నమోదయ్యాయని, సీసీటీవి ఫుటేజీలో లెక్కింపు సిబ్బంది కట్టల కొద్దీ నగదును దాచి పెడుతూ కనిపించారని పేర్కొంది. ప్రాథమిక నివేదిక లోపాలను ఎత్తి చూపుతూ, ఎంట్రీ, ఎగ్జిట్? ద్వారాల వద్ద తనిఖీ చేయకపోవడం, వ్యక్తిగత వస్తువులపై నియంత్రణ లేకపోవడం, పలు విరాళాల పెట్టెల నుంచి నగదును కలిపి లెక్కించడం వంటి కారణాల వల్ల ఈ నేరం జరగడానికి ఆస్కారం కలిగిందని పేర్కొంది.విచారణకు ముందు కొంతమంది ఉద్యోగుల నుంచి సుమారు రూ.78.94 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. 2026 జూన్? 4న కౌటింగ్? రూమ్?కు అనుబంధంగా ఉన్న బాత్రూమ్ నుంచి అదనంగా రూ.2.25 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కనిపించకుండా పోయిన వెండి ఇటుకలు లేదా ఇతర విలువైన కానుకల గురించి సోషల్? మీడియాలో వస్తున్న వాదనలను సమర్థించేందుకు ఎలాంటి ప్రాథమిక ఆధారాలు లభించలేదని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

## అఖిలపక్ష భేటీలో డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు లభించిందన్న వార్తలు బూటకం



**ఢిల్లీ, జులై 19:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో (ఆదివారం) కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ రాజకీయ ఉత్కంఠకు, వివాదాలకు దారితీసింది. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు అఖిలపక్ష సమావేశంలో మద్దతు లభించిందంటూ వస్తున్న వార్తలను కాంగ్రెస్ సీనియర్ నేత, పార్టీ కమ్యూనికేషన్ల ఇన్‌ఛార్జ్, జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ తీవ్రంగా ఖండించారు. అవన్నీ ‘పూర్తిగా అబద్ధం, ఫేక్ న్యూస్’ అని ఆయన కొట్టిపారేశారు.తప్పుడు వార్తలపై జైరాం రమేశ్ ఆగ్రహంఅఖిలపక్ష సమావేశంలో డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు లభించినట్లు కొన్ని టీవీ ఛానెళ్లు ప్రసారం చేస్తున్న వార్తలు కావాలని సృష్టించినవని జైరాం రమేష్ ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ‘కొన్ని టీవీ ఛానెళ్లు డీలిమిటేషన్ బిల్లుకు అఖిలపక్ష సమావేశంలో మద్దతు లభించిందంటూ వార్తలను ఫ్లాష్ చేస్తున్నాయి. ఇది పూర్తిగా ఫేక్ న్యూస్’ అని ఆయన స్పష్టం చేశారు. ఓఅఖిలపక్ష సమావేశంలో విపక్షాల నిరసన.. వాకౌట్! (జులై 20) ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు, ప్రభుత్వ ఎజెండాపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష సమావేశాన్ని ఇవాళ ఢిల్లీలో ఏర్పాటు చేసింది. అయితే, సమావేశం ప్రారంభంలోనే తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ‘నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా’ ని ఈ సమావేశానికి ఆహ్వానించడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నిర్ణయానికి నిరసనగా విపక్షాలన్నీ సమావేశం నుంచి వాకౌట్ చేశాయి. అయితే, కొన్ని నిమిషాల నిరసన అనంతరం విపక్ష నేతలు మళ్లీ చర్చల్లో పాల్గొనేందుకు లోపలికి వచ్చారు.ఈ విషయమై జైరాం రమేశ్ మాట్లాడుతూ... లోక్‌సభ స్పీకర్ వద్ద అనర్హత నిర్ణయం పెండింగ్‌లో ఉన్న 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ‘రెబల్’ ఎంపీలకు ఈ ఒక ‘పార్కింగ్ ప్లేస్’ లాంటిదని, అలాంటి పార్టీని మోదీ ప్రభుత్వం ఆహ్వానించడాన్ని నిరసిస్తూనే తాము వాకౌట్ చేశామని వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుండగా.. పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, ఇతర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

## నదుల అనుసంధానంపై పార్లమెంట్‌లో చర్చించాలి



**ఢిల్లీ, జులై 19 :** దేశంలో నదుల అనుసంధాన ంపై మొదటి నుంచి సీఎం చంద్రబాబు మాట్లా డుతున్నారని తెలుగుదేశం పార్టీ లోక్‌సభా పక్ష నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు వ్యాఖ్యానించారు. (ఆదివారం) కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు. ప్రస్తు తం ఉన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్‌లో నదుల అనుసంధానంపై చర్చ జరగాలని సూచించారు. అన్ని పార్టీలు నదుల అనుసంధానంపై చర్చలో పాల్గొనాలని అన్నారు. గోదావరి, పెన్నా నదులను అనుసంధానించాలని తెలిపారు. ఆక్వా రైతుల ఫీడ్ ధరలు తగ్గించాలని చెప్పారు. పడిపోయిన పొగాకు ధరల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొగాకు రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని తెలిపారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని చెప్పుకొచ్చారు. వాటిపై కొత్తగా చట్టాలు తీసుకురావాలి..సోషల్ మీడియాలో వ్యక్తిగత హననంపై పార్లమెంటులో స్వల్ప కాలిక చర్చ జరగాలని లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. రాజకీయ నేతలు, సెలబ్రిటీలే కాకుండా సామాన్య ప్రజలు కూడా వ్యక్తిగత హననానికి గురవుతున్నారని చెప్పారు. ఈ విషయంపైన కొత్తగా చట్టాలు తీసుకురావాలని సూచించారు. వీటిపైన పార్లమెంట్‌లో చర్చించాలని అన్నారు.

## నిరాహార దీక్ష ఎంత కష్టమో ఇప్పుడు నాకు తెలుస్తోంది



సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించిన నేపథ్యంలో ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. తాను నిరాహార దీక్ష చేపట్టి కేవలం ఒక్కరోజే గడిచిందని, కానీ రెండో రోజుకే అది ఎంత కష్టమో అర్థమవుతోందని అన్నారు. అందుకే వాంగ్‌చుక్‌కు, నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ”నేను నిరాహార దీక్ష చేపట్టిన రెండో రోజుకే ఇది ఎంత కష్టమో అర్థమవుతోంది. సోనమ్? వాంగ్?చుక్?కు, ఇక్కడ నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులకు నేను సెల్యూట్? చేస్తున్నాను. సోమవారం జరగనున్న పాదయాత్ర కోసం నేను నా శక్తిని ఆదా చేసుకుంటున్నాను.”– అభిజీత్? దీప్కే, సీజేపీ వ్యవస్థాపకుడునిలకడగా వాంగ్‌చుక్ ఆరోగ్యం!ప్రస్తుతం సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌కు ఐవీ ఫ్లూయిడ్స్ (సెలైన్) ఎక్కిస్తున్నామని సీనియర్ వైద్యుడు సురంజిత్ ఛటర్జీ తెలిపారు. ఆయనకు పోషకాహారం అందించడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఒక నిర్దిష్ట స్థాయి దాటిన తర్వాత రోగి పరిస్థితి విషమంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. “వాంగ్?చుక్? శరీర కణజాలాల్లో ఆమ్లాల శాతం పెరుగుతోంది. ఆయన డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. డీహైడ్రేషన్ వల్ల లాక్టిక్ యాసిడ్ ఉత్పత్తి, అసిడోసిస్ పెరుగుతాయి. ఇది కిడ్నీలపై నేరుగా ప్రభావం చూపుతుంది. అయితే ఆయన శరీరం ఈ పరిస్థితితో (కాంపేన్సేటెడ్) పోరాడుతోంది. ఒక వేళ ఈ పరిస్థితి ‘డీకాంపెన్సేటెడ్’ స్థితికి చేరుకుంటే, అది చాలా ప్రమాదకరంగా మారుతుంది. ఒక్కసారి డీకాంపెన్సేషన్ ప్రారంభమైతే, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. కొన్నిసార్లు కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. అలాగా కాలేయం, మూత్రపి ండాల పనితీరు దెబ్బతింటుంది. అందువల్ల ఆయనకు ఎలక్ట్రోలైట్స్ ఇవ్వడం అవసరం. ఈ పరిస్థితుల్లో చికిత్స చేయకపోతే, ఆ తర్వాత కోలుకోలేని నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుం ది. అందుకే ఐవీ ఫ్లూయిడ్స్? అందిస్తున్నాం. ఆ యనకు పోషకాహారం అందించడం చాలా అవసరం. ఒక నిర్దిష్ట స్థాయి దాటిన తర్వాత రోగి పరిస్థితి విషమంగా మారే ప్రమాదం ఉంది” అని సీనియర్ వైద్యులు సురంజిత్ ఛటర్జీ తెలి పారు.వారిపై నమ్మకం పోయింది: వాంగ్‌చుక్ భార్య”సఫ్దర్‌జంగ్ ప్రభుత్వ ఆసుపత్రిపై నాకు నమ్మకం పోయింది. ఆయనలో పొటాషియం స్థాయిలు 2.9కి పడిపోయాయి. ఇది ఆందోళనకరైన విషయమని, ప్రాణాపాయం ఉందని వైద్యులు మాకు చెప్పారు. కానీ హెల్త్? బులిటెన్?లో ఈ నంబర్? చెప్పకుండా, కేవలం పొటాషియం స్థాయిలు పడిపోయాయని మాత్రమే చెప్పారు. ఒక స్వతంత్ర ప్రయోగశాలలో జరిపిన పరీక్షలో ఆయనలోని పొటాషియం స్థాయిలు 3.5కు ఉన్నట్లు తేలింది.అత్యవసర విచారణ చేసి, సోనమ్ ఆరోగ్యం మరింత క్షీణించకముందే వేరే ఆసుపత్రికి తరలించేందుకు అనుమతి ఇవ్వాలని కోరాను” అని సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.నీట్? పేపర్ లీక్, సీబీఎస్‌ఈ వివాదం నేపథ్యంలో కాక్రోచ్? జనతాపార్టీ జంతర్? మంతర్? వద్ద నిరసనలు చేపట్టింది. వారికి మద్దతు ప్రకటించిన సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. వాంగ్‌చుక్‌ను పరీక్షించిన వైద్యులు ఆయన స్పృహలోనే ఉన్నారని, ఆరోగ్యం కూడా స్థిరంగానే ఉందని ఇంతకు ముందు ప్రకటించారు. అయితే ఆయనలో డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) సంకేతాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఎంత నచ్చజెప్పినప్పటికీ ఆయన నోటి ద్వారా లేదా నరాల ద్వారా ఐవీ ఫ్లూయిడ్స్‌ను తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించడంతో, ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు తాజాగా ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు.. నలుగురి మృతి, ఐదుగురి గల్లంతు



**శ్రీనగర్:** జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్ జిల్లాల్లో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శనివారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షాలకు (ఆదివారం) వరదలు పోటెత్తాయి. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. మరో ఐదుగురు గల్లంతయ్యారు. మృతుల్లో భారీ వర్షాల కారణంగా పూంచ్ జిల్లాలో ఇల్లు కూలి ముగ్గురు మరణించగా.. రాజౌరిలో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, భారీ వర్షాలతో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు గల్లంతైన ఐదుగురి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు.రాజౌరి జిల్లాలోని దర్హాలి, ఖండ్లీ, సుక్తోహ్, జమోలా నదులతో సహా అన్ని ప్రధాన నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాటిలో చాలా వరకు ప్రమాదకర స్థాయికి చేరి అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ముఖ్యంగా రాజౌరి పట్టణాన్ని వరద నీరు ముంచెత్తింది. దర్హాలి నదికి వరద పోటెత్తగా బేలా కాలనీ సమీపంలోని రక్షణ గోడ కూలిపోయింది. దీంతో కొత్త బస్టాండ్ ఆవరణలోకి వరద నీరు దూసుకొచ్చి డజన్ల కొద్దీ వాహనాలు కొట్టుకుపోయాయి. అబ్దుల్లా వంతెన సమీపంలోని మురికివాడ కూడా తీవ్రంగా దెబ్బతింది. ఆ ప్రాంతంలోకి వరద నీరు ప్రవేశించడంతో 50కి పైగా కుటుంబాలను అధికారులు ఖాళీ చేయించారు. తారిఖ్ వంతెన సమీప ప్రాంతాన్నీ వరద నీరు ముంచెత్తింది. దీంతో పోలీసులు, అత్యవసర సిబ్బంది స్థానికులను నదీ తీర ప్రాంతానికి దూరంగా తరలించారు. అలాగే, నదీ తీరం, లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే ఇళ్లను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు.కాగా, జమ్మూకాశ్మీర్ వ్యాప్తంగా జులై 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కుకొట్టుకుపోయాయి. అబ్దుల్లా వంతెన రుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. గత 24 గంటల్లో రియాసిలో అత్యధికంగా 106 మి.మీ. వర్షపాతం నమోదైంది. రాజౌరిలో 103 మి.మీ., ఉధంపూర్‌లో 101.6 మి.మీ., కత్రాలో 85 మి.మీ., పూంచ్‌లో 77 మి.మీ. బటోటేలో 57.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

## పార్లమెంట్ అఖిలపక్ష భేటీలో హైడ్రామా.



**న్యూఢిల్లీ:** సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నా యి. ఈ నేపథ్యంలో (ఆదివారం) కేంద్ర ప్రభు త్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించిం ది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో హైడ్రామా చోటుచేసుకుం ది. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరిం చాలని కేంద్రం కోరింది. అయితే, ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం ఇవ్వడాన్ని ఆ పార్టీ నిరసించింది. దీంతో ఇండియా కూటమి పార్టీల నేతలు వాకౌట్ చేశారు.అఖిలపక్ష సమావేశానికి టీఎంసీ తిరుగుబాటు ఎంపీలను ఆహ్వానించడాన్ని విపక్షాలు తీవ్రంగా తప్పుపట్టాయి. లోక్‌సభలో వారికి ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేయడం, స్పీకర్ వద్ద అనర్హత పిటిషన్లు ఇంకా పెండింగ్‌లో ఉండగానే వారికి గుర్తింపు కల్పించేలా వ్యవహరించడంపై మండిపడ్డాయి. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించాయి. ఈ సందర్భంగా శివసేన(యూబీటీ) తిరుగుబాటు ఎంపీల విలీన అంశాన్నీ విపక్షాల నేతలు ప్రస్తావించారు.వాకౌట్ అనంతరం కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలకు నిరసనగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకగ్రీవంగా వాకౌట్ చేశాయని తెలిపారు. సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ కూడా టీఎంసీ తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం ఇవ్వడాన్ని తప్పుపట్టారు. ఇది ప్రజాస్వామ్యానికి జరిగిన అన్యాయంగా అభివర్ణించారు.

## అరెస్ట్ చేయాల్సి వస్తే ముందుగా మేయర్ మామ్దానీకే అరెస్ట్ చేయాలి

**న్యూయార్క్ :**మేయర్ జోహ్రాన్ మామ్దానీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. ఐక్యరాజ్యసమితి లో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మామ్దానీకి కౌంటర్ ఇచ్చారు. న్యూయార్క్ నగరంలో పెరుగుతున్న యూదు వ్యతిరేకతను (యాంటీ సెమిటిజం) అరికట్టడం చేతకాని మేయర్.. కేవలం హెడ్‌లైన్స్‌లో నిలవడం కోసం ఇజ్రాయెల్‌పై దాడి చేస్తున్నారని విమర్శించారు. మేయర్ బెదిరింపులవల్ల ఏమీ మారదని అన్నారు.ప్రధాని నెతన్యాహు సగర్వంగా న్యూయార్క్ వస్తారని, ఐరాసలో ఇజ్రాయెల్ తరఫున తన గళం విప్పుతారని డానీ డానన్ స్పష్టంచేశారు. ఈ కేసులో ఎవరినైనా అరెస్ట్ చేయాల్సి వస్తే.. మొదట మేయర్ జోహ్రాన్ మామ్దానీనే అరెస్ట్ చేయాలని వ్యాఖ్యానించారు. ఒక రేడియో షోలో నెతన్యాహు మాట్లాడుతూ.. మేయర్ మామ్దానీ హమాస్ ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్నారని, ఆయన మనసులో అమెరికాపై తీవ్ర ద్వేషం దాగి ఉందని ఆరోపించారు.

## ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు



**మధ్యప్రదేశ్:**ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)తో ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు లభిస్తాయని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఆదివారం యూసీసీ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నామని తెలిపారు.మధ్యప్రదేశ్ కేబినెట్ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, 2026కు ఏకగ్రీవంగా, హృదయపూర్వకంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నా కేబినెట్? సహచరులకు, మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగబద్ధమైన సమానత్వానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ బిల్లు చారిత్రక భారతీయ సంస్కృతికి, విలువలకు కట్టుబడి ఉంది. జులై 20 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఈ యూసీసీ బిల్లును ప్రవేశపెడతాం.”ప్రజల మద్దతు తోనే! ఉమ్మడి పౌర స్మృతికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని, రాష్ట్ర జనాభాలో 93 శాతం కంటే ఎక్కువ మంది ఈ చట్టానికి మద్దతు ఇస్తున్నారని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. ముస్లిం సమాజం నుంచి వచ్చిన ఫీడ్?బ్యాక్?కు సంబంధించిన డేటాను ప్రస్తావిస్తూ, ఆ సమాజంలోని మెజారిటీ మహిళలు ఈ యూసీసీ చట్టానికి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.‘మా డేటా ప్రకారం, 80 శాతం మంది ముస్లిం మహిళలు, 40 శాతం ముస్లిం పురుషులు ఒకే విధమైన ఉమ్మడి చట్టం ఉండాలని విశ్వసిస్తున్నారు. మాకు 3 కోట్ల సందేశాలు (హామీ) వచ్చాయి. మేము ప్రింట్?, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరించాం.

# రామకోటి రాస్తున్నారా- జపం పూర్తి చేసిన తర్వాత పుస్తకాలను ఏమి చేయాలి? ఈ నియమాలు తప్పక తెలుసుకోండి!



: శ్రీరామ నామం తారక మంత్రం. ఈ తారక మంత్రం గొప్పతనాన్ని సాక్షాత్తు పరమశివుడు పార్వతీదేవికి వివరిస్తూ 'తాను ఎల్లప్పుడూ రామ నామాన్ని జపిస్తూ ఉంటానని, 'రామ' అనే ఈ పవిత్రమైన రెండు అక్షరాల నామాన్ని జపించడం వల్ల కలిగే ఫలితం విష్ణు సహస్రనామాలను పఠించడంతో సమానమని తెలిపాడు. "రా", "మ" అనే రెండు అక్షరాలు అద్భుతమైన శక్తిని కలిగి ఉన్నాయి. 'రా' అనే అక్షరం అగ్ని బీజం ఇది అంతఃకరణను ప్రకాశింపజేసేది. 'మ' అనే అక్షరం అమృత బీజం. ఇది మనస్సుకు శాంతిని, ఆనందాన్ని కలిగిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. హిందూ సంప్రదాయంలో భగవంతుని చేరుకునే మార్గాల్లో 'రామకోటి' రాయడం కూడా ఒకటని అంటారు. ఇంతటి మహిమాన్వితమైన రామకోటి రాసేటప్పుడు ఎలాంటి నియమాలు పాటించాలి? రామకోటి పూర్తయ్యాక ఆ పుస్తకాలు ఏమి చేయాలి? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

రామకోటి విశిష్టతరామకోటి రాయడానికి పూనుకోవడం ఒక సత్కార్యం. ఈ కార్యానికి కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది. 'శ్రీరామ' అని పదేపదే రాయడం మనసును శుద్ధి చేస్తుంది, అహాన్ని తొలగిస్తుంది. ఓర్పు, సహన గుణాలను పెంపొందిస్తుంది. రామకోటి రాయడంలో మనస్సును, బుద్ధిని, భక్తిని, చేతిని కేంద్రీకృతం చేస్తూ లిఖించడం వల్ల ఇది కూడా ఒక రకమైన జపం వంటిదే! రామకోటి రాయడానికి ఉన్న నియమాలేంటో చూద్దాం.రామకోటి రాయాలనుకుంటున్నారా! ఈ నియమాలు పాటించండి!రామకోటి రాయాలన్న మీ సంకల్పాన్ని ముందు దేవుడి దగ్గర మానసికంగా విన్నవించుకోండి. శ్రీరామ అని రాసే వీలున్న కోటి గళ్లతో ఉన్న పుస్తకం తెచ్చుకోండి.ఎప్పుడు మొదలు పెట్టాలి?

మంచి రోజు చూసుకుని రామకోటి పుస్తకానికి పసుపు, కుంకుమ రాసి దేవుని సన్నిధిలో ఉంచి పుష్పాలతో, శ్రీరామ అష్టోత్తర శతనామావళితో పూజించాలి. విశేషించి శ్రీరామ నవమి, ఉగాది, విజయదశమి, హనుమాన్ జయంతి రోజు నుంచి కానీ ప్రారంభిస్తే ఆటంకాలు లేకుండా రామకోటి పూర్తవుతుందని విశ్వాసం. రాయడం ప్రారంభించే ముందు శ్రీరామకోటి పుస్తకాన్ని భక్తితో కళ్లకు అద్దుకుని రాయడం ప్రారంభించాలి.మనసు కేంద్రీకరించాలి

రామకోటి రాసేటప్పుడు ఇతర వ్యాపకాలు, ఆలోచనలు పెట్టుకోకుండా ప్రశాంతమైన మనసుతో, మనసును బుద్ధిని కేంద్రీకరించి రాయాలి.శ్రీరామ నామ జపం

ఒక్కో నామం రాసేటప్పుడు 'శ్రీరామ' అని ఉచ్చరిస్తూ రాయడం వల్ల జపం చేసిన ఫలితం కలుగుతుంది.మధ్యలో ఆపవచ్చా!

అనుకోకుండా మధ్యలో ఏదైనా పని మీద వెళ్లవలసి వస్తే, సరి సంఖ్యలో రాయడం ఆపి పుస్తకం మూసి నమస్కరించి వెళ్లాలి. పని అయిపోయిన తర్వాత కాళ్లు , చేతులు ని శుచిగా మళ్లీ రాయడం మొదలు పెట్టాలి.

అన్ని ప్రత్యేకమే!రామకోటి రాసే పుస్తకం పూజామందిరంలో జాగ్రత్తగా ఉంచాలి. అందులో ఇతర విషయాలు ఏవీ రాయకూడదు. దానికి ఉపయోగించే కలాన్ని కూడా విడిగా ఉంచుకోవడం శ్రేయస్కరం.

ఏ సమయంలో రాయాలి?రామకోటి రాయడానికి ప్రత్యేకమైన సమయం అంటూ ఏదీ లేదు. కాని శుచి, శుభ్రత, పవిత్రత, ప్రశాంతత మాత్రం తప్పక పాటించాలి. ఏదో మొక్కుబడిగా పూర్తి చేయాలని కాకుండా ప్రశాంతమైన మనసుతో, సమయం అనుకూలించినప్పుడు మాత్రమే రా యాలి. వేగంగా చేయాలన్న తొందర వద్దు.అక్షర లక్షలుప్రతి లక్ష నామాలకు శ్రీరామునికి ప్రత్యేక పూజ, ఏదైనా తీపి పదార్థం నివేదన చేసి ఈ ప్రసాదాన్ని అందరికి పంచాలి.


రామకోటి యజ్ఞం పూర్తయిందా!

రామకోటి రాయడం పూర్తయిన తర్వాత మీ శక్తి అనుసారంగా శ్రీరాముని పూజలు, నివేదనలు అన్నదానం నిర్వహించడం మంచిది.

రామకోటి పుస్తకాలను ఏమి చేయాలి?

రామకోటి రాయడం పూర్తయిన తరువాత రామకోటి పుస్తకాలను ఒక పసుపు బట్టలో కట్టి భద్రాచలంలోని రామచంద్రుడికి కానీ, అయోధ్యలో రామాలయంలో కానీ సమర్పించాలి. వీలు కుదరని వారు తమ సమీపంలోని ఏదైనా రాముని గుడిలో కానీ, ఆధ్యాత్మిక సంస్థకు అప్పగించాలి. అదీ వీలుకాకుంటే గోదావరి, గంగ వంటి పవిత్ర నదులలో విడిచి పెట్టాలి.మహా యజ్ఞంశ్రీరామ కోటి లిఖించడం అనేది సామాన్య విషయం కాదు, ఇది ఒక పవిత్ర యజ్ఞం తో సమానం. ఈ రామనామ లిఖిత జపం వలన పూర్వ జన్మ కర్మలు తొలగిపోయి జీవితంలో సుఖసంతోషాలు, ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చు. మనం కూడా ఈ రామకోటి యజ్ఞంలో పాల్గొని సకల శుభాలు పొందుదాం.జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది మీ వ్యక్తిగత విషయం.

# "మైక్రో హ్యాబిట్స్" ట్రై చేస్తారా? - ఆరోగ్యకరమైన జీవనశైలికి హెల్ప్? అవుతాయట!



మనం ఒకే రోజులో కొండను తవ్వలేం కానీ, రోజూ ఒక చిన్న రాయిని తీసి పక్కన పడేయవచ్చు కదా. మైక్రో హ్యాబిట్స్ కూడా సరిగ్గా ఇదే చేస్తాయి. దీనివల్ల వచ్చే ఫలితాలు కూడా అలాగే ఉంటాయట. ఈ చిన్న అలవాట్లే భవిష్యత్తులో పెద్ద లక్ష్యాలను సాధించడానికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి, దీర్ఘకాలిక లక్ష్య సాధనకు ఇవి ప్రేరణగా నిలుస్తాయట. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఉదయం నిద్రలేవగానే బెడ్ సర్దుకోవడం : చాలామంది దీనిని ఒక చిన్న పనిగా భావిస్తారు. కానీ, ఇది మెదడుపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తుందంటున్నారు నిపుణులు. నిద్ర లేచిన వెంటనే బెడ్?ను నీట్?గా సర్దడం వల్ల, రోజు ప్రారంభంలోనే ఒక పనిని విజయవంతంగా పూర్తి చేశారనే భావన కలుగుతుందని చెబుతున్నారు. ఇది మెదడుకు ఒక పాజిటివ్ సిగ్నల్?ను పంపి, రోజంతా మిగిలిన పనులను కూడా క్రమశిక్షణతో పూర్తి చేయడానికి ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొంటున్నారు.

కళ్ల కింద డార్క్ సర్కిల్స్ వచ్చాయా - ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న ఎక్స్‌పర్ట్స్?!

వ్యాయామం : పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఎవరికైనా ఆరోగ్యం ఎంతో అవసరం. కొందరైతే గంట వ్యాయామం చేయాలని తీర్మానించుకుంటారు. కానీ, రెండు రోజులు చేసి మూడో రోజు ఆపేస్తారు. ఇలాంటప్పుడు తక్కువ సమయంలో 10 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఆ తర్వాత మెల్లగా సమయాన్ని పెంచుకుంటూ వెళ్లొచ్చని సూచిస్తున్నారు.

మంచినీళ్లు : మనలో చాలా మంది మంచినీళు తాగడాన్నీ నిర్లక్ష్యం చేస్తుంటారు. కాస్త ఆకలిగా అనిపించగానే ఏదైనా తినాలని అనుకుంటారు. కానీ, నీళ్లు తాగాలని మాత్రం ఆలోచించరు. అలాగే, కాఫీ/టీ, కూల్?డ్రింకులు తాగాలనిపించినప్పుడు నీళ్లు తాగుతుండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో మిగతా పానీయాలను నియంత్రించడంతో పాటు సరిపడినన్ని నీళ్లు తీసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే ఏకాగ్రత కుదరనప్పుడు, అలసటగా, చిరాగ్గా అనిపించినప్పుడు కాసిన్ని నీళ్లు తాగితే మంచిదని పేర్కొంటున్నారు.

ఎక్కువసేపు కూర్చుని పనిచేసేటప్పుడు : ఆఫీస్ పనిలో లేదా చదువులో పడి గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి, బద్ధకం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గంటకు ఒకసారి కాసేపు నడవడం మంచిదని సూచిస్తున్నారు. లేకుంటే చేతులను పైకి చాచడం, మెడను తిప్పడం లేదా కాస్త ముందుకు వంగడం వంటి సాధారణ స్ట్రెచింగ్స్ చేయాలని సలహా పెంచి, అలసటను దూరం చేస్తుందంటున్నారు. తెలియజేస్తున్నారురాత్రి పడుకునే ముందు : చాలామంది ఉదయం లేవగానే ఈ రోజు ఏం చేయాలి అని ఆలోచిస్తూ, సమయాన్ని వృథా చేస్తుంటారు. అందుకే, పడుకునే ముందు ఒక రాయాలంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మెదడులోని ఒత్తిడి తగ్గి, రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుందని చెబుతున్నారు. మరుసటి రోజు ఉదయం ఏం చేయాలనే స్పష్టత ఉంటుందని సూచిస్తున్నారు

# 'విక్రమ్-1' ప్రయోగం గ్రాండ్ సక్సెస్:

సరికొత్త రికార్డు సృష్టించిన భారత తొలి ప్రైవేట్ రాకెట్!నింగికెగిరిన భారత తొలి ప్రైవేట్ రాకెట్. అంతరిక్షంలో కొత్త యుగానికి శ్రీకారం. దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' (1) శనివారం ఉదయం 12.06 గంటలకు శ్రీహరికోట నుంచి విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. హైదరాబాద్‌కు చెందిన " దీనిని రూపొందించింది. 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ చారిత్రాత్మక ప్రయోగం విజయవంతం కావడంతో ప్రైవేట్ కంపెనీలకు కొత్త ద్వారాలు తెరుచుకున్నాయి.




ఈ చారిత్రాత్మక క్షణానికి సాక్షిగా ఏపీ మంత్రి నారా లోకేశ్ శ్రీహరికోటలోని లాంఛ్ కంట్రోల్ సెంటర్‌కు హాజరయ్యారు. అలాగే లాంఛ్ వ్యూయింగ్ గ్యాలరీకి వందలాది మంది పాఠశాల విద్యార్థులు, యువత తరలివచ్చి రాకెట్ ప్రయోగాన్ని ఉత్సాహంగా తిలకించారు.సమయం మారినా.. పక్కాగా సెపరేషన్: నావిగేషన్ సమస్యల వల్ల ప్రయోగం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:05 గంటలకు వాయిదా పడింది. అయితే, ఆలస్యంగా ప్రారంభమైనా.. నింగిలోకి దూసకెళ్లిన కొద్ది నిమిషాల్లోనే అత్యంత కీలకమైన మూడో దశ (ా3) అనుకున్న టైమ్‌లైన్ ప్రకారమే విజయవంతంగా విడిపోయింది. భూమి దృశ్యాలు ప్రత్యక్షం: ఈ ప్రయాణంలో రాకెట్‌కు అమర్చిన హై-రిజల్యూషన్ కెమెరాల ద్వారా అంతరిక్షం నుంచి మన భూమికి సంబంధించిన అద్భుతమైన లైవ్ దృశ్యాలు కనిపించాయి. గగనతలం నుంచి నీలిరంగులో మెరుస్తున్న భూగోళం తాలూకు విజువల్స్ స్క్రీన్‌లపై ప్రత్యక్షమవ్వగానే లాంఛ్ కంట్రోల్ సెంటర్‌లోని శాస్త్రవేత్తలు, గ్యాలరీలోని విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు.లాస్ట్ స్టేజ్ (ా4) కూడా నామినల్: రాకెట్ ప్రయాణంలో అత్యంత కీలకమైన చివరి, నాలుగో దశ (ా4) పనితీరు కూడా అద్భుతంగా, అనుకున్న రీతిలోనే ా) సాగింది. 3ఐ-ప్రింటెడ్ టెక్నాలజీతో రూపొందించిన 'రామన్' ఇంజిన్లు పక్కాగా పనిచేసి, రాకెట్‌ను లక్ష్యం వైపు నడిపించాయి.ా4 ఇంజన్ కటాఫ్ (ా4 జుఅస్త్రుఅవ జబ్-శీటట): నాలుగో దశ (ా4) ప్రయాణం ముగియగానే, ప్లాన్ ప్రకారం 'రామన్' ఇంజన్లు విజయవంతంగా ఆగిపోయాయి (కటాఫ్ అయ్యాయి) . ఇంజిన్ కటాఫ్ ప్రక్రియ పక్కాగా జరగడంతో రాకెట్ తన లక్ష్యాన్ని వంద శాతం చేరుకుంది. శాటిలైట్లు విజయవంతంగా విడిపోయాయి ఆగిపోయిన వెంటనే, రాకెట్ మోసుకెళ్లిన ఉపగ్రహాలన్నీ (శాటిలైట్లు) ఒకదాని తర్వాత ఒకటి విజయవంతంగా విడిపోయి (సెపరేట్ అయి) అంతరిక్షంలోకి ప్రవేశించాయి. అంతరిక్ష వ్యర్థాలను తొలగించే రోబోటిక్ హ్యాండ్ సహా అన్ని పేలోడ్స్‌ను నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది.మిషన్ గ్రాండ్ సక్సెస్- అధికారిక ప్రకటన: రాకెట్ ప్రయాణం విజయవంతంగా ముగిసి, ఉపగ్రహాలన్నీ కక్ష్యలోకి చేరిన వెంటనే.. స్కైరూట్, ఇస్రో శాస్త్రవేత్తలు 'విక్రమ్-1' ప్రయోగం "గ్రాండ్ సక్సెస్" అయిందని అధికారికంగా ప్రకటించారు. ఈ అద్భుతమైన చివరి అప్‌డేట్స్‌తో విక్రమ్-1 మిషన్ పూర్తి స్థాయిలో ఘన విజయం సాధించి, ప్రపంచ అంతరిక్ష యవనికపై భారత ప్రైవేట్ రంగానికి సరికొత్త గుర్తింపు తెచ్చింది.ప్రధాని మోదీతో ఫోన్ సంభాషణ- కాలర్ ట్యూన్‌గా 'వందేమాతరం': ప్రయోగం గ్రాండ్ సక్సెస్ అని అధికారికంగా ప్రకటించిన వెంటనే, శ్రీహరికోట నుంచి శాస్త్రవేత్తల బృందం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఈ విజయవంతమైన వివరాలను పంచుకుంది. శాస్త్రవేత్తలు ప్రధానికి కాల్ చేయగానే ఫోన్?లో 'వందేమాతరం' మ్యూజిక్ (కాలర్ ట్యూన్) వినిపించడం అక్కడ ఉన్నవారందరిలో దేశభక్తిని, మరింత ఉత్సాహాన్ని నింపింది. ఫోన్‌లో ఇస్రో, స్కైరూట్ బృందాల మాటలు విన్న ప్రధాని.. దేశీయ సాంకేతికతతో సాధించిన ఈ అపూర్వ ఘనతపై ప్రశంసలు కురిపించారు. ఈ చారిత్రాత్మక ఘట్టం దేశ యువతలోని సరికొత్త ఆవిష్కరణల ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు.ఈ చారిత్రాత్మక మిషన్ హైలైట్స్ ఇవే:ప్రైవేట్ రంగానికి కొత్త శకం: ఇప్పటివరకు అంతరిక్ష ప్రయోగాలన్నీ ప్రభుత్వ సంస్థ అయిన ఇస్రో (×ూ=ా) మాత్రమే చేస్తూ వచ్చేది. కానీ ఈ ప్రయోగంతో పూర్తి స్థాయి ఆర్బిటల్ రాకెట్‌ను కక్ష్యలోకి పంపే తొలి ప్రైవేట్ స్టార్టప్‌గా "ూఎంతీశీ ూవతీశంజూఖఎవ" సరికొత్త చరిత్ర సృష్టించింది.స్వదేశీ టెక్నాలజీ 'మేడ్ ఇన్ ఇండియా': ఏడు అంతస్తుల ఎత్తు గల ఈ రాకెట్ ఎన్నో సాంకేతిక ప్రత్యేకతలతో రూపుదిద్దుకుంది. బరువు తగ్గించడం కోసం దీనిని పూర్తిగా బలమైన 'ఆల్-కార్బన్ కాంపోజిట్' నిర్మాణంతో తయారు చేశారు. నాలుగు దశలు గల ఈ రాకెట్ చివరి దశలో 3ఐ-ప్రింటెడ్ టెక్నాలజీతో చేసిన ద్రవ ఇంధన ఇంజిన్లను ఉపయోగించారు.స్పేస్ క్యాబ్ సర్వీస్: చిన్న ఉపగ్రహాలను తక్కువ ఖర్చుతో, చాలా వేగంగా అంతరిక్షంలోకి పంపడానికి ఈ రాకెట్ ఒక 'స్పేస్ క్యాబ్' లాగా

# జుట్టు ఎక్కువగా రాలిపోతోందా - ఈ ఆయుర్వేద చిట్కాలు మేలు చేస్తాయట!



కేవలం అనారోగ్య సమస్యలకు పరిష్కారాలు మాత్రమే కాదు, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయాన్ని కూలంకశంగా పేర్కొంది ఆయుర్వేద శాస్త్రం. కేవలం ఆరోగ్య పరంగా మాత్రమే కాదు జుట్టు సమస్యలకు ఆయుర్వేదంలో చికిత్సలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జుట్టు రాలడం తగ్గి, ఒత్తుగా, పొడవుగా పెరగడానికి ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన ఆయుర్వేద చిట్కాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం!నూనెతో మసాజ్ : క్రమం తప్పకుండా తలను నూనెతో మసాజ్ చేయడం అనేది ఆయుర్వేదంలో అత్యంత ఉత్తమమైన అలవాటు. దీని వల్ల జుట్టుకే కాకుండా మొత్తం శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు చేకూరుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి, నువ్వులు లేదా బాదం నూనెతో మసాజ్ చేయడం వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగవుతుందని చెబుతున్నారు. ఫలితంగా, కుదుళ్లకు అవసరమైన పోషకాలు అంది, జుట్టు రాలడం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అలాగే, జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం లాంటి సమస్యలు తగ్గుతాయని తెలియజేస్తున్నారు. కొబ్బరి నూనె వెంట్రుకలపై ఒక రక్షణ పొరను ఏర్పరిచి, క్యూటికల్ (వెంట్రుక పైపొర)ను మూసివేయడం ద్వారా హెర్బల్ హెయిర్ రిన్స్ : తలస్నానానికి శీకాకాయ్, కుంకుడుకాయలు, ఉసిరికాయ వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి స్కాల్ప్ జూఎ స్థాయిని సమతుల్యం చేయడానికి, చుండ్రును నియంత్రించడానికి సహాయపడతాయని అంటున్నారు. అంతేకాదు, కురులను సహజంగా మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయట.సమతులాహారం, నీరు : విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగడం వల్ల జుట్టుకు లోపలి నుంచి పోషణ అందుతుందని నిపుణులు చెబుతున్నారు. గింజలు, విత్తనాలు, ఆకుకూరలు, పండ్ల వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు దృఢంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, చిన్నవయసులోనే జుట్టు తెల్లబడకుండా ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల జుట్టు మందం, స్థితిస్థాపకతకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.డ్రైయర్ వద్దు : హీట్ స్టైలింగ్ పరికరాలు జుట్టును తాత్కాలికంగా అందంగా మార్చినప్పటికీ, తీవ్రచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, మైన వేడివల్ల జుట్టులోని సహజ తేమ, కెరాటిన్ ప్రొటీన్ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల జుట్టు పొడిబారడం, చిట్లిపోవడం, విపరీతంగా రాలిపోతుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, తలస్నానం చేసిన తర్వాత జుట్టును ఫ్యాన్చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ? గాలికే ఆరనివ్వాలని సూచిస్తున్నారు. హెయిర్ డ్రయర్ వాడడం హెయిర్ స్టైల్స్ : జుట్టును బిగుతుగా లాగి వివిధ హెయిర్? స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లు బలహీనపడతాయ ట. దీంతో జుట్టు ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఇంట్లో ఉన్నప్పుడు లేదా రాత్రి పడుకునే ముందు జుట్టును లూజ్?గా జడ వేసుకోవడం చాలా మంచిదని అంటున్నారు. ఇది జుట్టు చిక్కుబడకుండా, రాలిపోకుండా చేస్తుందని తెలియజేస్తున్నారు.తగినంత నిద్ర, ఒత్తిడి నిర్వహణ : నిద్ర, మానసిక ప్రశాంతత అనేవి కేవలం ఆరోగ్యానికే కాదు, ఒత్తుగా పెరిగే జుట్టుకు కూడా అత్యంత ముఖ్యమంటున్నారు నిపుణులు . మానసిక ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయట. ఇవి జుట్టు కుదుళ్లను బలహీనపరచడం, జుట్టు రాలడానికి, తెల్లబడటానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లోతైన శ్వాస వంటి పద్ధతులు ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయని సూచిస్తున్నారు. అలాగే, సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుసాయని సలహా ఇస్తున్నారు.సూర్యరశ్మి నుంచి రక్షణ : సూర్యుడి నుంచి చ్చే అతినీలలోహిత కిరణాలు జుట్టులోచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, ని కెరాటిన్ ప్రొటీన్?ను దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో జుట్టు పొడిబారడం, రంగు మారిపోవడం, చిట్లిపోతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో జుట్టుకు నూనెను రాసుకోవడం, టోపీలు లేదా స్కార్ఫ్?లు ధరించడం వల్ల కురులకు యూవీ కిరణాల నుంచి రక్షణ లభిస్తుందని సూచిస్తున్నారు. తద్వారా జుట్టు రంగు మారకుండా ఉంటుందని ఎచెబుతున్నారు. ఈ క్రమంలో ధ్యానం, యోగా, లహా ఇస్తున్నారు.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## చేగుంట బస్ స్టాండ్‌లో గుంతలకు చెక్
## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉపసర్పంచ్ రఫీ



**చేగుంట జులై 19**
చేగుంట మండలంచేగుంట బస్ స్టాండ్ ఆవరణ మొత్తం పెద్ద గుంతలుగా మారి బస్సుల రాకపోకలకు, ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండడంతో గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆదివారం సాయంత్రం మట్టి పోయించి గుంతలను పూర్తిగా పూడ్చివేశారు.ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ సిబ్బంది ఈ సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఉపసర్పంచ్ రఫీ బస్ స్టాండ్‌ను సందర్శించారు. గుంతల వల్ల డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు చేరి ప్రయాణికులకు కలుగుతున్న బురద సమస్యను స్వయంగా గమనించి, త్వరలోనే గుంతలను పూడ్చివేస్తామని ఆ రోజే హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం సాయంత్రం బస్ స్టాండ్ ఆవరణలో మట్టి పోయించి గుంతలను పూర్తిగా పూడ్చివేసి బస్సుల రాకపోకలను సుగమం చేశారు. దీంతో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## అనంతసాగర్ ఉపసర్పంచ్‌కు పితృవియోగం:
## అంత్యక్రియల్లో పాల్గొన్న ఫోరం అధ్యక్షులు



**చేగుంట జూన్ 19**
చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ చిక్కుడు స్వామి తండ్రి చిక్కుడు చిత్తారు మరణించిన విషయం తెలుసుకున్న చేగుంట ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ తక్షణమే అనంతసాగర్ లోని వారి స్వగృహానికి చేరుకుని భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిక్కుడు చిత్తారు అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని మృతునికి కన్నీటి వీడ్కోలు పలికారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కొండంత ధైర్యాన్ని ఇస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 'తెలంగాణ సమాజం' ప్రతినిధి సబ్బని శ్రావణ్ కుమార్, 95 న్యూస్ ప్రతినిధి చిక్కుడు మహేష్, పలువురు మీడియా మిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతునికి అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు పలికారు.

## భక్తిశ్రద్ధలతో బీరంగూడ గుట్టలో
## ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు





**అమీన్ పూర్, జూలై 19:**
అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని స్థానిక బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో, రాజగోపురం ఎదురుగా ఉన్న శ్రీ భ్రమరాంబ గోశాల ఆధ్వర్యంలో ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిపూర్వకంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుద్ర హోమం, కామధేనువు పూజ మరియు గరుకు స్థంభాల ప్రతిష్ఠాపనను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. గోమాత సేవయే సాక్షాత్తు పరమశివుని సేవ అని, గోశాల నిర్వహణలో భక్తుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విద్యుత్ నగర్ కాలనీ భూముల దోపిడీపై రిలే దీక్ష!

### - సమగ్ర విచారణ చేపట్టాలి: గుండాల ముఖేష్ రెడ్డి డిమాండ్





**రామచంద్రపురం, జూలై 19:**
విద్యుత్ నగర్ కాలనీ సొసైటీకి చెందిన విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు ఆందోళన బాట పట్టారు. విద్యుత్ నగర్ వాటర్ ట్యాంక్ సెంటర్‌లో కాలనీ సభ్యుడు గుండాల ముఖేష్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభమైంది.ఈ సందర్భంగా ముఖేష్ రెడ్డి మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో సుమారు 125 ఎకరాల్లో ఏర్పాటైన బీహెచ్‌ఈఎల్ కో-ఆపరేటివ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీలో ప్రస్తుతం 1,924 కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. కాలనీ ఏర్పడి 26 ఏళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ ఫైనల్ లేఔట్ రాక పోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.ఆయన లేవనెత్తిన ప్రధాన అంశాలు:అద్దగోలు లీజు లు: సొసైటీకి చెందిన విలువైన భూములను తక్కువ ధరలకు లీజు పేరుతో ప్రైవేటు సంస్థలకు, విద్యాసంస్థలకు అప్పగించి, కాలనీ ఆస్తులను శాశ్వతంగా హరిస్తున్నారు.ఫైనల్ లేఔట్ ఎక్కడ?: కాలనీకి దక్కాల్సిన 10 శాతం కమ్యూనిటీ ల్యాండ్ అందుబాటులో లేకపోవడం వల్లే ఫైనల్ లేఔట్ పెండింగ్‌లో ఉందని, దీనికి బాధ్యులైన వారిని గుర్తించాలి.పారదర్శకత అవసరం: భూముల అసలు స్థితిగతులు, లీజు వివరాలు, ఆర్థిక లావాదేవీల చిట్టాను బయటపెట్టాలని రెవెన్యూ, సహకార శాఖాధికారులను కోరారు.ఎన్నికలు వద్దు: భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, పారదర్శకత తెచ్చిన తర్వాతే సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి కాలనీ సభ్యులు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు. తమ భూములను కాపాడుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని కాలనీవాసులు స్పష్టం చేశారు.

# ఓల్డ్ ఎంఐజి కాలనీలో ఉచిత ఎముకల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





**రామచంద్రపురం, జూలై 19**
భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలోని బీ పార్క్ ప్రాంగణంలో, బీహెచ్‌ఈఎల్ ఎంఐజి హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో, యశోద ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత ఎముకల వైద్య శిబిరానికి భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో యశోద ఆసుపత్రికి చెందిన ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ నిఖిల్ పాల్గొని కాలనీ వాసులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు అందించారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి నివాస ప్రాంతంలోనే ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ముఖ్యంగా వృద్ధు లు (సీనియర్ సిటిజన్లు) ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ ఎంఐజి కాలనీ అధ్యక్షులు రాజు, డైరెక్టర్ రాధాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు యాదవ్, సంపత్ గౌడ్, రాకేష్, అరుణ జ్యోతి పాల్గొన్నారు.

# భక్తి తరంగాల మధ్య జగన్నాథ రథయాత్ర: తెల్లాపూర్‌లో కనులపండువగా ఆధ్యాత్మిక వేడుక





**రామచంద్రపురం, జూలై 19:**
రామచంద్రపురం మండల పరిధిలోని తెల్లాపూర్ ప్రాంతం శనివారం రాత్రి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్థానిక టెనా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమైన ఈ రథయాత్ర, గోపన్నపల్లి మరియు రాజపుష్ప కూడలి మీదుగా ఏలియన్స్ స్పేస్ స్టేషన్ వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ, "సనాతన ధర్మ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే ఇలాంటి రథయాత్రలు నిర్వహించడం ఎంతో అభినందనీయం. జగన్నాథుని ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) అంజిరెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు పాల్గొని, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తుల హరినామ సంకీర్తనలు, భజనలు, సాంప్రదాయ నృత్యాలతో నగరం భక్తిరసంలో మునిగిపోయింది.రథయాత్రను విజయవంతంగా నిర్వహించిన టెనా కమిటీ సభ్యులు, అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తో పాటు ఇతర ముఖ్య అతిథులను వేదికపై శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. చివరగా భక్తులకు వితరణ చేపట్టారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ఎర్రగడ్డ మోడల్ రైతు మార్కెట్లో లైన్స్ క్లబ్ అవగాహన కార్యక్రమం







**హైదరాబాద్, జూలై 19**
హైదరాబాద్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎర్రగడ్డ మోడల్ రైతు మార్కెట్లో "ప్లాస్టిక్ రహిత సమాజం" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై వినియోగదారులకు ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించాలి. ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలను తీసుకెళ్లడం వల్ల హానికర రసాయనాల ప్రభావంతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది" అని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ లైన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, "కల్తీ ఆహారాన్ని పూర్తిగా నివారించి, సహజమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని సూచించారు.కార్యక్రమంలో లైన్స్ క్లబ్ హైదరాబాద్ సనత్‌నగర్ అధ్యక్షుడు డేవిడ్ రాజు, డాక్టర్ లైన్ ప్రఫుల్ల రెడ్డి, లైన్ ఏ. అమరేందర్ రెడ్డి, లైన్ చేకూరి హనుమంతు నాయుడు, లైన్ ఈ. అమరేంద్ర రెడ్డి, బి. శ్రీధర్, శ్రీమతి లక్ష్మి, ఎర్రగడ్డ మోడల్ రైతు మార్కెట్ సూపర్వైజర్‌తో పాటు పలువురు సభ్యులు, వ్యాపారులు, వినియోగదారులు పాల్గొన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గుడ్డ సంచుల వినియోగాన్ని పెంచడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# మియాపూర్ సీఐ జయరాంకు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు




**శేరిలింగంపల్లి :** మియాపూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జయరాంను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, ఉప్పల మహేష్ గౌడ్, విక్రమ్ గౌడ్, జితేందర్ సీఐ జయరాంకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ జయరాంకు తమ పూర్తి సహకారం ఉంటుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

## ఘనంగా విష్ణు శౌర్య బోనాల మహోత్సవం



**మేడ్చల్ :** ప్రతి సంవత్సరం ఆషాడ మాసం మొదటి ఆదివారం నిర్వహించే విష్ణు శౌర్య బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ లోని సూర్య నగర్ కాలనీ నుండి ఏడుగుళ్ల దేవాలయం వరకు పల్లకీ ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి బోనం సమర్పించి ఆశీర్వాదాలు తీసుకు న్నారు. ఈ సందర్భంగా విష్ణు శౌర్య మాట్లాడుతూ తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ అని, సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు.

## కొల్లూరు గేట్ వద్ద రోడ్డు ప్రమాదం.. యువకుడికి తీవ్ర గాయాలు




**శంకర్ పల్లి :-** శంకర్‌పల్లి మండల పరిధిలోని కొల్లూరు గేట్ సమీపంలో శనివారం సాయంత్రం సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. జన్వాడ గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మచారి తన బైక్ (టీఎస్07ఎజె7233)పై జన్వాడ నుంచి న్యూ పోలీస్ స్టేషన్ వైపు వెళ్తుండగా, మోకిలా వైపు నుంచి న్యూ పోలీస్ స్టేషన్ దిశగా అతివేగంగా వస్తున్న వాటర్ ట్యాంకర్ (టీఎస్07ఖఖీ5267) అజాగ్రత్తగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బ్రహ్మచారి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారైనట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జవహర్‌నగర్‌లో ప్లాట్ల పేరిట కోట్ల మోసం?

- లక్షలు వసూలు చేసి కుటుంబంతో పరారీ
- బాధితుల ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**జవహర్‌నగర్ :** జవహర్‌నగర్‌లో ప్లాట్లు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన వ్యక్తి కుటుంబంతో సహా పరారైన ఘటన కలకలం రేపింది. బాధితుల కథనం ప్రకారం వెంకటేష్ అనే వ్యక్తి తక్కువ ధరకే ప్లాట్లు ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి విడతల వారీగా డబ్బులు తీసుకున్నాడు. అనంతరం ప్లాట్లు ఇవ్వకుండా కాలయాపన చేయడంతో బాధితులు అతడి ఇంటికి వెళ్లగా, ఇంటిని విక్రయించి కుటుంబంతో కలిసి పరారైనట్లు తెలిసి అవాక్కయ్యారు. తమ కష్టార్జితాన్ని కోల్పోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. ప్లాట్ల కొనుగోలు సమయంలో పూర్తి వివరాలు, పత్రాల ప్రామాణికతను పరిశీలించిన తర్వాతే లావాదేవీలు జరపాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.

## ఈటల సమక్షంలో బీజేపీలో భారీ చేరికలు
## సేవాలాల్ తాండకు చెందిన పలువురికి పార్టీ కండువా



**జవహర్‌నగర్ :** మేడ్చల్ రూరల్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు రామ్ నాయక్ ఆధ్వర్యంలో చంద్రపురి 3వ డివిజన్ పరిధిలోని సేవాలాల్ తాండకు చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో వెంకటేష్ నాయక్, సాయి నాయక్, రాజు నాయక్, సతీష్ నాయక్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, బీజేవైఎం నాయకుడు సంతోష్ గుప్తా, స్థానిక బీజేపీ నాయకులు, గిరిజన మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- :తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్
- కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా ఉద్యమకారులను సత్వరంగా గుర్తించాలని వెల్లడి
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు 20శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సుదర్శన్
- నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పీట్ల సాయిలును నియమిస్తూ నియామక పత్రాలు అందజేత



**మేడ్చల్:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు 20శాతం రిజర్వేషన్లు అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా తెలంగాణ ఉద్యమకారులు ఎన్నికల బరిలో దిగుతారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న ఉద్యమకారులకు సరైన గుర్తింపు దక్కలని పేర్కొన్నారు. ఆదివారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం అయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ జీవితాన్ని ధారబోసిన ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధన తర్వాత అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోవడంతోనే అధికారానికి దూరమయ్యారని పేర్కొన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నియమినియమించిన కేకే కమిటీ కాలయాపన చేయకుండా, ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తమ విలువైన జీవితాన్ని దారపోసామని ఉద్వేగ భరితంగా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో ఉద్యమకారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. కెసిఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటున్నామని, అధికారంలోకి వచ్చక ఉద్యమకారులను విస్మరించడం వల్లనే అధికారానికి దూరమయ్యారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పీట్ల సాయిలు, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడుగా సుదర్శన్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సత్తి రెడ్డి, తలారి అశోక్ ముదిరాజ్, జక్కుల కుమార్, రాంచందర్, యాదయ్య, బాలరాజు, బిక్షపతి, చందర్, కురకుల మహేష్, తలారి ప్రభాకర్, ఎండీ రఫీక్, జి.అశోక్, సాయిబాబు, టీ లక్ష్మణ్, రెడ్డి నాయక్, లింగం గౌడ్, మీట్యా నాయక్, భాస్కర్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల పోరాటానికి న్యాయం

- ఓల్డ్ నేరేడుమెట్ గౌడ సంఘానికి స్మశాన వాటిక స్థలం
- కోర్టు తీర్పు మేరకు ప్రొసీడింగ్స్ జారీ.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సంఘం



**మల్కాజ్గిరి :** ఓల్డ్ నేరేడుమెట్ గౌడ సంఘానికి చెందిన స్మశాన వాటిక స్థలంపై దాదాపు 15 ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయపోరాటానికి ముగింపు లభించింది. గౌడ సంఘానికి అనుకూలంగా ఇటీవల కోర్టు తీర్పు రావడంతో, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌ను కలిసి తీర్పు ప్రతులను అందజేశారు. వాటిని పరిశీలించిన కమిషనర్ స్మశాన వాటిక స్థలం గౌడ సంఘానికేనని గుర్తిస్తూ అధికారిక ప్రొసీడింగ్స్ జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ సంఘం ప్రతినిధులు ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సాగిన కేసులో నిరంతరం సహకరిస్తూ తమకు న్యాయం జరిగేలా కృషి చేసిన ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు తీర్పుతో సుమారు వంద గౌడ కుటుంబాలకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సంఘం సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భగాయత్ ఫేజ్-2 సమస్యల పరిష్కారానికి కృషి
## కాలనీలో పర్యటించిన పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్ :** ఉప్పల్ నియోజకవర్గంలోని భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ ఫేజ్-2లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. వాసవి మెట్రోపోలిస్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ఆహ్వానం మేర కు ఆదివారం కాలనీలో పర్యటించి స్థానికులతో కలిసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయం, కమ్యూనిటీ సెంటర్‌కు కేటాయించిన స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించడం, అప్రోచ్ రహదారులను పూర్తి చేయడం, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాల పారవేత నివారణ, పోలీసు నిఘా పెంపు తదితర అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీటన్నింటినీ సంబంధిత అధికారు లతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకు ంటామని పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి మెట్రోపోలిస్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు,




కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమంగళారం భూ వివాదం: చదువు గండయ్య వారసులపై కేసు.. ఇద్దరు అరెస్ట్

**మొయినాబాద్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని పెద్దమంగళారం గ్రామంలో గత కొద్దిరోజులుగా చర్చనీయాంశమైన సర్వే నెం. 212లోని ఆరు ఎకరాల భూ వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొనుగోలుదారు శ్రీనివాస్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొయినాబాద్ పోలీసులు క్రైమ్ నెం. 360/2026 నమోదు చేసి, చిల్కూరి గ్రామానికి చెందిన చదువు కిష్టయ్య, చదువు సుభాష్ తదితరులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 329(3), 308(5), 3(5) కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం నిందితులు అక్రమంగా భూమిలోకి ప్రవేశించి రూ.50 లక్షలు డిమాండ్ చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్



చేసి రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, సుమారు 30 ఏళ్ల క్రితమే విక్రయించిన భూముల విషయంలో కొత్తగా వివాదం సృష్టిస్తూ మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్‌పై కరపత్రాల ద్వారా దుష్ప్రచారం చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అలాగే తప్పుడు పత్రాలతో మీడియాలో ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అడ్వకేట్ విక్రమ్ దేవ్ వ్యవహారం, అతనికి సహకరించిన వారి పాత్రపై సంబంధిత శాఖ విచారణ చేపట్టినట్లు సమాచారం. పెద్దమంగళారం సర్వే నెం. 212లోని భూములు గతంలోనే విక్రయించబడి, ప్రస్తుతం కబ్జాలో కూడా లేకపోయినా మళ్లీ ఈ వివాదం ఎందుకు తెరపైకి వచ్చిందనే అంశంపై స్థానికంగా చర్చ సాగుతోంది.

# గ్యాస్ట్రో ఎంటరైటిస్, ఫుడ్ పాయిజనింగ్‌ల మధ్య తేడాలేమిటి

# లక్షణాలు ఎలా ఉంటాయి ఏం చేయాలి..?


వర్షాకాలం సీజన్ అంటేనే చాలా మందికి రోగాల సీజన్ అనే భావన ఉంటుంది. అందుకు కారణం ఒక్క సారిగా మారే ఉష్ణోగ్రతలతో పాటు, అదే సమయంలో వాతావరణంలో ఉండే తేమ, బ్యాక్టీరియా, వైరస్‌లకు అనుకూల వాతావరణం ఏర్పడడం, ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో కొన్ని ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండడం, పారిశుద్ధ్య సమస్యలు, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం వంటివి కూడా తోడవుతుంటాయి. దీంతో ఈ సీజన్‌లో అనేక రోగాల నుంచి ముప్పు ఉంటుంది. ముఖ్యంగా చిన్నారులు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, వృద్ధులకు వ్యాధుల ముప్పు అధికంగా ఉంటుంది. ఇక ఈ సీజన్‌లో చాలా మందికి వచ్చే సమస్యల్లో గ్యాస్ట్రో ఎంటరైటిస్ కూడా ఒకటి. దీన్నే స్టమక్ ఫ్లూ అని కూడా పిలుస్తారు. ఇది జీర్ణాశయం, పేగులలో ఏర్పడే ఇన్‌ఫెక్షన్. ప్రధానంగా నోరోవైరస్, రోటావైరస్ వంటి వైరస్‌ల వల్ల వస్తుంది. కొన్ని సందర్భాల్లో బ్యాక్టీరియా కూడా దీనికి కారణమవుతుంది. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటు వ్యాధి. కలుషితమైన చేతులు, ఉపరితలాలు లేదా సన్నిహిత సంబంధాల ద్వారా ఒకే కుటుంబంలో లేదా కార్యాలయంలో పలువురికి సోకే అవకాశం ఉంటుంది.

### తేడాలేమిటి..

ఫుడ్ పాయిజనింగ్ అంటే కలుషితమైన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సమస్య. ఈ.కోలి, సాల్మొనెల్లా, క్యాంపిలోబాక్టర్ వంటి బ్యాక్టీరియా లేదా అవి విడుదల చేసే విషపదార్థాల కారణంగా ఇది వస్తుంది. గ్యాస్ట్రోఎంటరైటిస్‌లా ఇది వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాపించదు. అయితే ఒకే కలుషితమైన ఆహారాన్ని తిన్నవారిలో ఒకేసారి ఈ సమస్య కనిపించే అవకాశం ఉంటుంది.

ఈ రెండు సమస్యల్లోనూ తరచూ నీళ్ల విరేచనాలు, వికారం, వాంతులు, కడుపు నొప్పి, కడుపులో మెలికలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అం దువల్ల వాటిని వేరు చేయడం కొంత కష్టంగా ఉంటుంది.

గ్యాస్ట్రోఎం టరైటిస్‌లో మాత్రం సాధారణంగా స్వల్ప జ్వరం, చలిగా అనిపించడం, ఒళ్లు నొప్పులు, కండ రాల నొప్పి, తీవ్రమైన అలసట వంటి శరీర మంతా ప్రభావితం చేసే లక్షణాలు కనిపిస్తాయి. ఇవి సాధాంణంగా 24 గంటల్లో క్రమంగా పెరుగుతాయి.



### ఎందుకు వస్తాయి..

ఫుడ్ పాయిజనింగ్‌లో లక్షణాలు చాలా వేగంగా ప్రారంభమవుతాయి. కలుషితమైన ఆహారం తిన్న కొద్దిసేపటికే తీవ్ర వాంతులు, తీవ్రమైన కడుపు మెలికలు, కొన్నిసార్లు మలంలో రక్తం కనిపించడం వంటి లక్షణాలు వస్తాయి. అదే ఆహారం తిన్న మరికొందరిలో కూడా ఇలాంటి లక్షణాలు ఒకేసారి కనిపించడం ఫుడ్ పాయిజనింగ్‌కు సంకేతంగా భావిస్తారు. వర్షాకాలంలో మురుగునీరు తాగునీటిలో కలవడం వల్ల జీర్ణాశయ వ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి. అధిక తేమ, మోస్తరు ఉష్ణోగ్రతల కారణంగా బ్యాక్టీరియా ఆహారంలో వేగంగా పెరుగుతుంది. ముఖ్యంగా రోడ్ల పక్కన విక్రయించే ఆహారం, మూత లేకుండా ఉంచిన పదార్థాలు, మరిగించని నీటితో తయారుచేసిన చల్లని పానీయాలు, కలుషితమైన ఐస్‌క్యూబ్స్ ఉపయోగించిన పానీయాలు ఈ కాలంలో ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తాయి. గ్యాస్ట్రోఎంటరైటిస్‌కు ఎక్కువగా వైరస్‌లే కారణమవుతాయి కాబట్టి యాంటీబయోటిక్స్ సాధారణంగా ఉపయోగపడవు. విశ్రాంతి తీసుకోవడం, శరీరంలో కోల్పోయిన నీరు, లవణాలను భర్తీ చేయడానికి ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ప్రధాన చికిత్సగా ఉంటుంది. చాలావరకు ఈ వ్యాధి కొన్ని రోజుల్లో స్వయంగా తగ్గిపోతుంది.

### ఏం చేయాలి..

ఫుడ్ పాయిజనింగ్‌లో తేలికపాటి కేసులకు కూడా తగినంత ద్రవాలు తీసుకోవడం, ఓఆర్ఎస్ వాడటం, కొంతసేపు ఘన ఆహారం తీసుకోకుండా ఉండటం సరిపోతుంది. అయితే సాల్మొనెల్లా వంటి తీవ్రమైన బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ నిర్ధారణ అయితే వైద్యుల సూచన మేరకు యాంటీబయోటిక్స్ అవసరం అవుతాయి. కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం వెంటనే వైద్యులను సంప్రదించాలి. నోరు ఎండిపోవడం, తలతిరగడం, మూత్రం తగ్గిపోవడం వంటి తీవ్రమైన డీహైడ్రేషన్ లక్షణాలు, ఏ ద్రవమూ కడుపులో నిలవకుండా నిరంతరం వాంతులు కావడం, మలంలో రక్తం లేదా అధిక మ్యూకస్ కనిపించడం, 38.3 డిగ్రీల సెల్సియస్ (101 డిగ్రీల ఫారెన్‌హీట్) కంటే ఎక్కువ జ్వరం, 48 నుంచి 72 గంటల తర్వాత కూడా లక్షణాలు తగ్గకపోవడం లేదా మరింత తీవ్రమవడం వంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వైద్య చికిత్స తీసుకోవాలి.

### జాగ్రత్తలు అవసరం..

వర్షాకాలంలో ఈ సమస్యలను నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఫిల్టర్ చేసిన లేదా మరిగించిన నీటినే తాగాలి. తెలియని ప్రాంతాల్లో తయారైన ఐస్‌క్యూబ్స్‌ను ఉపయోగించకపోవడమే మంచిది. తాజాగా వండిన వేడి ఆహారాన్నే తినాలి. ఎక్కువసేపు బయట ఉంచిన లేదా పాత ఆహారాన్ని తీసు కోవద్దు. భోజనం చేసే ముందు, వంట చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత కనీసం 20 సెకన్ల పాటు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. అలాగే మరిగంచని నీటితో తయారుచేసిన చట్నీలు, శుభ్రంగా కడగని ఆకుకూరలు, అపరిశుభ్రమైన స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండటం వల్ల వర్షాకాలంలో వచ్చే జీర్ణాశయ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు

# రాత్రి పూట నిద్రకు ముందు గంటల తరబడి

## ఫోన్‌లో స్క్రోల్ చేస్తున్నారా.. అయితే జాగ్రత్త..

రాత్రి నిద్రించే ముందు గదిలో లైట్లు ఆఫ్ చేసి మంచంపై పడుకుని మొబైల్‌లో గంటల తరబడి సోషల్ మీడియా, వార్తలు లేదా ప్రతికూల సమాచారాన్ని నిరంతరం స్క్రోల్ చేయడం ప్రస్తుతం చాలా మందికి అలవాటుగా మారింది. అయితే ఈ అలవాటు కేవలం నిద్రను మాత్రమే కాదు, మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ముఖ్యంగా మైగ్రేన్ తలనొప్పులు, నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలకు ఇది ప్రధాన కారణంగా మారే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

నిరంతరం ప్రతికూల సమాచారాన్ని గ్రహించడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి, నిద్ర నాణ్యత గణనీయంగా దెబ్బతింటుంది. మానసిక ఆరోగ్యం, సాంకేతిక వినియోగంపై ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం, డూమ్ స్క్రోలింగ్ అలవాటు ఆందోళన, డిప్రెషన్, మానసిక ఒత్తిడి పెరగడంతోపాటు జీవితంలోని కష్టాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తుంది.



### కళ్లపై అధిక ఒత్తిడి..

రాత్రి సమయంలో మొబైల్, ట్యాబ్లెట్ లేదా ఇతర డిజిటల్ పరికరాల నుంచి వెలువడే నీలి కాంతి (బ్లూ లైట్) శరీరంలో నిద్రకు అవసరమైన మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని తగ్గిసుంది. దీంతో శరీరానికి నిద్ర సమయం వచ్చిందనే సంకేతం అందక, నిద్ర పట్టడం ఆలస్యమవుతుంది. దీనివల్ల నిద్ర చక్రం కూడా దెబ్బతింటుంది. చీకటి గదిలో ప్రకాశవంతమైన మొబైల్ స్క్రీన్‌ను ఎక్కువసేపు చూడటం వల్ల కళ్లపై అధిక ఒత్తిడి పడుతుంది. కాంతి వ్యత్యాసం కారణంగా కళ్ల అలసట, తలనొప్పి, మైగ్రేన్ దాడులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నిద్రకు ముందు వరుసగా వీడియోలు, వార్తలు, సోషల్ మీడియా పోస్టులు చూడటం వల్ల మెదడు నిరంతరం అప్రమత్త స్థితిలోనే ఉంటుంది. దీంతో శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళ్లలేకపోతుంది. లోతైన నిద్రకు అవసరమైన ప్రశాంతత దూరమవుతుంది.

### ఒత్తిడి హార్మోన్లు పెరుగుతాయి..

ప్రతికూల వార్తలు లేదా కలవరపెట్టే కంటెంట్‌ను వరుసగా చూడటం వల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసోల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. ఇది ఆందోళనను మరింత పెంచి, రాత్రి వేళల్లో మానసిక ప్రశాంతతను దూరం చేస్తుంది. మైగ్రేన్‌కు గురయ్యే వారిలో కళ్ల ఒత్తిడి, బ్లూ లైట్ ప్రభావం, మానసిక ఒత్తిడి, అధిక సమాచార భారం కలిసి తలనొప్పిని ప్రేరేపి స్తాయి. దీంతో కాంతి, శబ్దం వంటి అంశాల పట్ల అధిక సున్నితత్వం పెరగడం, తీవ్రమైన తలనొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం, పడుకునే ముందు ప్రతి గంట స్క్రీన్ వినియోగం నిద్రలేమి ప్రమాదాన్ని సుమారు 59 శాతం వరకు పెంచుతుంది. ప్రతి అదనపు గంట స్క్రీన్ చూసే అలవాటు వల్ల సగటున 24 నిమిషాల నిద్ర తగ్గే అవకాశం ఉందని పరిశోధకులు గుర్తించారు. మెలటోనిన్ విడుదల ఆలస్యం కావడం, మెదడు చురుకుగా ఉండడం, మధ్య మధ్యలో మెళకువ రావడం, నిద్ర నాణ్యత తగ్గడం ఇందుకు ప్రధాన కారణాలు.

### నిద్ర పట్టడం ఆలస్యం అవుతుంది..

రాత్రి మొబైల్ వినియోగం అధికమైతే నిద్ర పట్టడానికి ఎక్కువ సమయం పట్టడం, ఉదయం లేవగానే తలనొప్పి ఉండటం, కళ్లలో మంట లేదా అసౌకర్యం, ఆందోళన పెరగడం, మరుసటి రోజు ఏకాగ్రత తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి డూమ్ స్క్రోలింగ్ ప్రభావానికి సంకేతాలుగా పరిగణించవచ్చు. ఈ అలవాటును తగ్గించుకోవాలంటే పడుకునే సమయానికి కనీసం 30 నుంచి 60 నిమిషాల ముందే మొబైల్, టీవీ వంటి స్క్రీన్‌ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలి. దీంతో మెదడు క్రమంగా ప్రశాంత స్థితిలోకి వెళ్లి నిద్రకు సిద్ధమవుతుంది. పడకగదిలో మసక వెలుతురు లేదా వెచ్చని కాంతిని ఉపయోగించడం మంచిది. పూర్తిగా చీకటిలో మొబైల్ చూడడం వల్ల కళ్లపై పడే ఒత్తిడి మరింత పెరుగుతుంది. నిద్రకు ముందు సోషల్ మీడియా స్క్రోల్ చేయడం బదులుగా ప్రశాంతమైన సంగీతం, పాడ్‌కాస్ట్‌లు వినడం లేదా పుస్తకం చదవడం వంటి తక్కువ ఉత్తేజాన్ని కలిగించే కార్యకలాపాలను అలవాటు చేసుకోవడం ఉపయో గకరం. రాత్రి సమయంలో తప్పని సరిగా మొబైల్ ఉపయోగించాల్సి వస్తే నైట్ మోడ్ లేదా బ్లూ లైట్ ఫిల్టర్‌ను ఆన్ చేయడం ద్వారా కళ్లపై ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు.

### ఏం చేయాలి..

డూమ్‌స్క్రోలింగ్ స్థానంలో ప్రతిరోజూ ఒక స్థిరమైన విండ్‌డౌన్ రొటీన్‌ను అలవాటు చేసుకోవాలి. శ్వాస వ్యాయామాలు, ధ్యానం, తేలికపాటి స్ట్రెచింగ్ వంటి అలవాట్లు మానసిక ప్రశాంతతను పెంచి మెరుగైన నిద్రకు సహాయపడతాయి. మైగ్రేన్ సమస్యతో బాధపడేవారు, రోజంతా స్క్రీన్‌లను ఎక్కువగా ఉపయోగించే వారు, ఆందోళనకు గురయ్యే వ్యక్తులు, యువత ఈ అలవాటు విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. రాత్రిపూట డూమ్‌స్క్రోలింగ్ సాధారణ అలవాటులా కనిపించినప్పటికీ, దీర్ఘకాలంలో మెదడు ఆరోగ్యం, నిద్ర నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. చిన్న చిన్న జీవనశైలి మార్పులు చేసుకోవడం ద్వారా మైగ్రేన్, నిద్రలేమి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# వానల్లో... ఆరోగ్యంగా...

వానాకాలం మొదలయ్యిందంటే... ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. ముఖ్యంగా వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు, జీర్ణసమస్యలతో సతమతమవు తుంటారు చాలామంది. అస్తమానం అన్నింటికీ మాత్రలే అంటే ఎలా? కొన్ని ఆయుర్వేద చిట్కాలు పాటించడం, జీవనశైలి మార్పులు చేసుకోవడం ద్వారా ఉపశమనం పొందొచ్చంటున్నారు వైద్య నిపుణులు. అవేమిటంటే...



ఉదయం నిద్రలేవగానే గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగాలి. ఈ సాధారణ అలవాటు శరీరంలో నుంచి విషపదార్థాలు (టాక్సిన్స్) బయటకు పంపేందుకు సహాయ పడుతుంది. దీనివల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. రుచి కోసం కొంచెం తేనె కలుపుకోవచ్చు.

ఉదయం రెండు నిమిషాల పాటు ప్రాణాయామం చేయాలి. శ్వాసపై ఏకాగ్రత నిలపాలి. దీనివల్ల శరీరానికి తగిన విశ్రాంతి లభిస్తుంది. రీఫ్రెష్ కావడానికి ఇది మంచి మార్గం. సంప్రదాయ ఆయుర్వేదంలో ప్రాణాయా మానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

అల్లం, తులసి, నల్లమిరియాలు వేసి తయారు



చేసిన గోరువెచ్చని హెర్బల్ డ్రింక్ తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు. వర్షాకాలంలో వైరల్ జ్వరాల బారినపడకుండా ఉండటానికి, రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది.

నువ్వుల నూనెతో పావుగంట పాటు శరీరాన్ని మర్దన చేసుకోవాలి. పిండతైలం కూడా మర్దనకు వాడొచ్చు. మర్దన వల్ల రక్తసరఫరా మెరుగుపడుతుంది. కీళ్ల బిగుసు కుపోకుండా ఉపశమనం కలుగుతుంది. మర్దన తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. వారానికి ఒకసారైనా తైల మర్దన చేసుకోవాలి.

వర్షాకాలంలో తేమ వల్ల ఫంగల్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అందుకే చర్మాన్ని తడి లేకుండా చూసుకోవాలి. వర్షంలో తడిస్తే వెంటనే వేడి నీళ్లతో స్నానం చేసి తడి లేకుండా తుడుచుకోవాలి.



ఈ సీజన్‌లో వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి. అలాగే సీజనల్ ఫ్రూట్స్ తప్పని సరిగా తినాలి. పియర్స్, ఆపిల్స్, దానిమ్మ వంటివి చాలా మంచివి. ఉడికించని కూరగాయలు, సలాడ్స్‌కి దూరంగా ఉండాలి. స్ట్రీట్ ఫుడ్, ఫ్రైడ్‌ఫుడ్ వీలైనంతమేర తగ్గించాలి.

వర్షాకాలంలో వాతం పెరుగుతుంది. ఫలితంగా చర్మం పొడిబారడం, జలుబు, కీళ్ల కదలికలు తగ్గిపోతాయి. కడుపు ఉబ్బరం పెరుగుతుంది. తేనె కలిపిన అల్లం జ్యూస్ తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది. గ్లాసు గోరువెచ్చటి నీటిలో చిటికెడు ఇంగువ వేసుకుని తాగినా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.


ఈ సీజన్‌లో పగటి నిద్ర మంచిది కాదు. దీనివల్ల జీవక్రియలు నెమ్మదిస్తాయి. బద్ధకం పెరుగుతుంది.

కాబట్టి మధ్యాహ్నం నిద్ర దరిచేర కుండా ఏదైనా వ్యాపకంలో మునిగిపోవాలి

## యూరిక్ యాసిడ్ ఎక్కువైతే చేతులు, కాళ్లలో కనిపించే లక్షణాలు

# తగ్గేందుకు ఏమేం తినాలో తెలుసా?

యూరిక్ యాసిడ్ సమస్య అనగానే చాలామంది కేవలం బొటనవేలి నొప్పి (గౌట్) మాత్రమే అనుకుంటారు. కానీ, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు అది చేతులు, కాళ్లు, మోకాళ్లు, మణికట్టు వంటి ఇతర భాగాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో ఇప్పుడు చుద్దాం.



ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెడుతున్న అంశం యూరిక్ యాసిడ్. మనం తినే కొన్ని రకాల ఫుడ్స్, డ్రింక్స్ ముఖ్యంగా రెడ్ మీట్, ఆల్కహాల్, కొన్ని రకాల పప్పుల్లో ప్యూరిన్లు అనే పదార్థాలు ఉంటాయి. శరీరం ఈ ప్యూరిన్లను జీర్ణం చేసుకునేటప్పుడు వేస్ట్ ప్రొడక్ట్‌గా యూరిక్ యాసిడ్ విడదలవుతుంది. సాధారణంగా ఇది రక్తంలో కరిగి కిడ్నీల ద్వారా ఫిల్టర్ చేయబడి మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది.

కానీ, శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువైతే కిడ్నీలు దాన్ని సరిగ్గా బయటకు పంపలేవు. దీంతో అది రక్తంలో పేరుకుపోతుంది. ఇవి స్ఫటికాలుగా మారి కీళ్ల చుట్టూ చేరి తీవ్రమైన వాపు, నొప్పులకు దారితీస్తుంది. చాలా మంది ఈ లక్షణాల్ని గుర్తించలేరు. అయితే, క్లీవ్ ల్యాండ్ క్లినిక్ నివేదిక ప్రకారం యూరిక్ యాసిడ్ ఎక్కువైతే చేతులు, కాళ్లలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అవేంటో తెలుసుకుందాం కాలి వేళ్లు, మడమల్లో విపరీతమైన నొప్పి



### కాలి వేళ్లు, మడమల్లో విపరీతమైన నొప్పి

గౌట్ వ్యాధి వల్ల కాలి బొటనవేలిలో తీవ్రమైన నొప్పి రావడం సర్వసాధారణం. అయితే ఈ నొప్పి కేవలం వేలికే పరిమితం కాదు. యూరిక్ యాసిడ్ స్ఫటికాలు మడమల్లో కూడా చేరుతాయి. దీనివల్ల ఉదయం నిద్ర లేవగానే లేదా కాసేపు కూర్చుని లేచినప్పుడు మడమల్లో విపరీతమైన గుచ్చుకునే నొప్పి వస్తుంది. చాలామంది దీనిని సాధారణ నడుము నొప్పి లేదా ప్లాంటార్ ఫాసిటిస్ (మడమ శూల నొప్పి) అనుకుని పొరబడతారు.


### చేతి వేళ్లలో వాపు, ఎరుపుదనం



మీ చేతి వేళ్లు అకస్మాత్తుగా వాచిపోయి, ఎర్రగా మారి, బిగుతుగా అనిపిస్తున్నాయా? అయితే దానికి యూరిక్ యాసిడే కారణం కావచ్చు. ఈ వాపు ఉన్నచోట చర్మం పట్టుకుంటే వేడిగా, మెరుస్తున్నట్లు ఉంటుంది. ఇది చూడటానికి ఆర్థరైటిస్ (కీళ్లవాతం) లాగే అనిపించినా, చాలా వేగంగా పెరుగుతుంది. ఈ లక్షణం కనిపిస్తే వెంటనే అలర్ట్ అయి వైద్యుణ్ని సంప్రదించడం ముఖ్యంకాళ్లు, చేతుల్లో తిమ్మిరులు

### కాళ్లు, చేతుల్లో తిమ్మిరులు

యూరిక్ యాసిడ్ స్ఫటికాలు కేవలం కీళ్లనే కాకుండా, వాటి చుట్టూ ఉండే నరాల్ని కూడా నొక్కివేస్తాయి. దీనివల్ల కాళ్లు, చేతుల్లో సూదులతో గుచ్చినట్లు ఉండటం, తిమ్మిరులు రావడం, లేదా మొద్దుబారడం వంటివి జరుగు మణికట్టు, మడమల కదలికలు తగ్గడం



### మణికట్టు, మడమల కదలికలు తగ్గడం




కీళ్ల చుట్టూ యూరిక్ యాసిడ్ దీర్ఘకాలంగా పేరుకుపోవడం వల్ల కీళ్ల కదలికలు కష్టమవుతాయి. మణికట్టును తిప్పడం, పెన్నుతో రాయడం, బాటిల్ మూతలు తీయడం లేదా నడవడం వంటి రోజువారీ పనులు చేయడం కూడా కష్టంగా మారుతుంది. ఒక్కోసారి పెద్దగా నొప్పి లేకపోయినా కీళ్ల ఫ్లెక్సిబిలిటీ తగ్గిపోతుంది.తాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ సమస్య ఎక్కువగా ఉండి నిద్రకు భంగం కలిగిస్తుంది.



### మోకాళ్లు, మోచేతుల్లో బిగుతుదనం

వయసు పైబడటం వల్ల వచ్చే అలసట కాకుండా, ఉదయాన్నే లేవగానే మోకాళ్లు లేదా మోచేతులు లాక్ అయిపోయినట్లు (కదల్చలేనట్లు) అనిపిస్తే అది యూరిక్ యాసిడ్ వల్ల కావచ్చు. కీళ్లను కదపడానికి ప్రయత్నించినప్పుడు లోపల మొండి నొప్పి వస్తుంది.



### చర్మం కింద గట్టి గడ్డలు

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలా కాలం పాటు ఎక్కువగా ఉంటే, చర్మం కింద తెల్లటి, గట్టి గడ్డలు ఏర్పడతాయి. వీటిని 'టోఫి' అంటారు. ఇవి సాధారణంగా చేతి వేళ్లు, పాదాలు, మడమల వెనుక భాగంలో వస్తాయి. ఇవి పెరిగే కొద్దీ నొప్పి ఎక్కువవుతుంది, ఒక్కోసారి ఇవి పగిలి లోపల నుంచి తెల్లటి పేస్ట్ లాంటి పదార్థం బయటకు వస్తుంది. ఇది తీవ్రమైన పరిస్థితికి సంకేతం.



### అరచేతులు, అరికాళ్లలో మంటలు

కొందరిలో అరికాళ్లు లేదా అరచేతుల్లో విపరీతమైన మంటలు వస్తాయి. చర్మంపై చిన్న స్పర్శ తగిలినా భరించలేనంత సెన్సిటివిటీ పెరుగుతుంది. నరాల బలహీనత లేదా షుగర్ వ్యాధి వల్ల కూడా ఇలా జరగొచ్చు, కానీ యూరిక్ యాసిడ్ వల్ల వచ్చే నరాల వాపు కూడా దీనికి ఒక కారణం.కొందరిలో అరికాళ్లు లేదా అరచేతుల్లో విపరీతమైన మంటలు వస్తాయి. చర్మంపై చిన్న స్పర్శ తగిలినా భరించలేనంత సెన్సిటివిటీ పెరుగుతుంది. నరాల బలహీనత లేదా షుగర్ వ్యాధి వల్ల కూడా ఇలా జరగొచ్చు, కానీ యూరిక్ యాసిడ్ వల్ల వచ్చే నరాల వాపు కూడా దీనికి ఒక కారణం.

### కిడ్నీ సమస్యలు:

యూరిక్ యాసిడ్ కిడ్నీల్లో చేరి కిడ్నీ స్టోన్స్ (రాళ్లు) ఏర్పడతాయి. ఇది ముదిరితే 'క్రానిక్ కిడ్నీ డిసీజ్' (కిడ్నీ ఫెయిల్యూర్)కు దారితీస్తుంది.

# హిట్‌మ్యాన్‌కు అండగా నిలిచిన టీమ్ మేనేజ్‌మెంట్.




టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో, క్రీడా వర్గాలలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో జరగబోయే మ్యాచ్‌తో రోహిత్ తన సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలకబోతున్నాడనే వార్తలు అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. అయితే ఈ ఊహాగానాలకు బీసీసీఐ శనివారం ఒక అధికారిక ప్రకటనతో పూర్తిగా అడ్డుకట్ట వేసింది. మీడియాలో వస్తున్న వార్తలన్నీ కేవలం పుకార్లేనని వాటిలో ఎలాంటి వాస్తవం లేదని బోర్డు తేల్చిచెప్పింది. హిట్‌మ్యాన్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్ న్యూస్ఈ రిటైర్మెంట్ పుకార్లపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. లార్డ్స్ స్టేడియంలో రోహిత్ శర్మ తన కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడబోతున్నాడనే విషయంపై బోర్డు అంతర్గతంగా ఎలాంటి చర్చలు జరపలేదని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ సోషల్ మీడియా సృష్టించిన అబద్ధాలని కొట్టిపారేశారు. టీమిండియా భవిష్యత్తు ప్రణాళికల్లో రోహిత్ శర్మ ఇప్పటికీ అత్యంత కీలకమైన భాగమని, జట్టు వ్యూహాల్లో ఉన్నంత కాలం అతను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఉంటాడని సైకియా తేల్చిచెప్పారు. దీంతో హిట్‌మ్యాన్ అభిమాను లు ఊపిరి పీల్చుకున్నారు.ఇంగ్లాండ్ సిరీస్‌లో నెమ్మది ంచిన రోహిత్ బ్యాటింగ్బీసీసీఐ రిటైర్మెంట్ వార్తలను ఖండించిన మరుసటి రోజే టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కెప్టెన్ రోహిత్‌కు పూర్తి మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో రోహిత్ ఆశించిన స్థాయిలో రాణించలేకపో తున్నాడు. మొదటి రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి అతను కేవలం 37 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మొదటి మ్యాచ్‌లో 21 బంతులు ఎదుర్కొని 11 పరుగులు చేయగా, రెండో మ్యాచ్‌లో 47 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. పరుగులు తక్కువగా చేయడమే కాకుండా, ఈ సిరీస్‌లో అతని స్ట్రైక్ రేట్ కేవలం 54 గా ఉండటం క్రీడా విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

కెప్టెన్ వెనక అండగా నిలిచిన టీమ్ మేనేజ్‌మెంట్రోహిత్ శర్మ ప్రస్తుత బ్యాటింగ్ ఫామ్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మాత్రం హిట్‌మ్యాన్‌పై పూర్తి నమ్మకాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్‌లో కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించి, ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కోవడం ఏ బ్యాటర్‌కైనా అంత రోహిత్ శర్మకు అంతర్జాతీయ క్రికెట్‌లో అపారమైన అనుభవం ఉందని, గతంలో కూడా ఇలాంటి ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఫామ్

# ఛీ.. ఇదేం వరల్డ్ కప్ ఫార్మాట్! ఐసీసీపై కెప్టెన్ల మండిపాటు



2027 వన్డే వరల్డ్ కప్ కోసం ప్రకటించిన కొత్త ఫార్మాట్‌పై అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా అసోసియేట్ దేశాల కెప్టెన్లు, పలువురు అంతర్జాతీయ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ చిన్న జట్ల అవకాశాలను గణనీయంగా తగ్గిస్తోందని ఆరోపిస్తున్నారు. ప్రపంచ క్రికెటర్ల సంఘం (ఔజూా) ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించిన వారు, ప్రపంచ క్రికెట్ అభివృద్ధి లక్ష్యాలకు ఈ నిర్ణయం విరుద్ధమని పేర్కొన్నారు. ఐసీసీ ఆమోదించిన కొత్త ఫార్మాట్ ప్రకారం.. అర్హత సాధించిన జట్లలో అత్యల్ప ర్యాంకులో ఉన్న మూడు జట్లు ముందుగా ప్రత్యేక సూపర్ సిరీస్ ఆడాల్సి ఉంటుంది. ఆ సిరీస్‌లో విజేతగా నిలిచిన ఒకే ఒక్క జట్టుకు మాత్రమే ప్రధాన 12 జట్ల ప్రపంచకప్‌లో స్థానం లభిస్తుంది. అనంతరం టోర్నమెంట్ సూపర్–7 దశలోకి ప్రవేశిస్తుంది. ఈ మార్పు వల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌లో పోటీ పడే అవకాశాలు మరింత కష్టతరమవుతాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఈ నిర్ణయాన్ని అత్యంత నిరాశపరిచేదిగా అభివర్ణించారు. ఒక దేశం ప్రపంచకప్‌కు అర్హత సాధించడానికి సంవత్సరాల పాటు ప్రణాళిక, పెట్టుబడి, కృషి చేస్తుందని, చివరకు అవకాశాలను తగ్గించే విధంగా నిబంధనలు మార్చడం సరైంది కాదన్నారు. ప్రపంచ క్రికెట్‌ను విస్తరించాలని ఐసీసీ చెబుతుంటే, చిన్న దేశాలకు ప్రపంచ వేదికపై అవకాశాలను తగ్గించడం ఆ లక్ష్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రపంచ క్రికెట్ నిజంగా అభివృద్ధి చెందాలంటే అవకాశాలు తగ్గించడం కాకుండా పెంచాలని ఆయన స్పష్టం చేశారు.నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ మాట్లాడుతూ.. అసోసియేట్ దేశాల ఆటగాళ్లకు వన్డే ప్రపంచకప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ కాదని, వారి కెరీర్‌లకు కేంద్రబిందువని అన్నారు. అత్యున్నత స్థాయిలో పోటీ పడే అవకాశం లభిస్తేనే చిన్న దేశాల్లో క్రికెట్ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ కూడా అసోసియేట్ దేశాలు ప్రపంచ స్థాయి టోర్నమెంట్లకు ప్రత్యేక ఆకర్షణ తీసుకొస్తాయని అన్నారు. ఇటీవల జరిగిన ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో చిన్న

# భారత్ తరపున టీ20ల్లో అరంగేట్రం చేసిన టాప్ 5

అత్యంత పిన్న వయస్కులైన ఆటగాళ్లు వీరే

ఐపీఎల్ ఎంతో మంది యువ ఆటగాళ్లకు టీమిండియా తరఫున అంతర్జాతీయ టీ20ల్లో ఆడేందుకు అద్భుతమైన అవకాశాలను కల్పించింది. అయితే బ్లూ జెర్సీ వేసుకుని తన మొదటి మ్యాచ్ ఆడకముందే సోషల్ మీడియా నుంచి క్రికెట్ పండితుల వరకు అందరి దృష్టిని ఆకర్షించిన వండర్ కిడ్ ఎవరైనా ఉన్నారా అంటే.. దానికి సమాధానం ఒక్కరే, తనే వైభవ్ సూర్యవంశీ. ఎప్పుడెప్పుడా అని అందరూ ఎదురుచూస్తున్న ఈ 15 ఏళ్ల యువ బ్యాటింగ్ సంచలనం ఎట్టకేలకు అంతర్జాతీయ క్రికెట్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ 2026 సీజన్ లో తన అద్భుతమైన ఆటతీరుతో దుమ్మురేపినందుకు గాను, ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే భారత టీ20 జట్టులో ఈ చిన్నారికి చోటు లభించింది.


సరికొత్త చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ

ఖచ్చితంగా 15 సంవత్సరాల 99 రోజుల వయస్సులోనే వైభవ్ సూర్యవంశీ టీమిండియా తరఫున టీ20 ఇంటర్నేషనల్స్ ఆడి, భారతదేశం తరఫున ఈ ఫార్మాట్‌లో ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డులకెక్కాడు.




2026, జూలై 4న ఇంగ్లాండ్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరిగిన మ్యాచ్ ద్వారా ఆయన ఈ చారిత్రాత్మక అరంగేట్రం చేశాడు. ఈ క్రమంలో పురుషుల క్రికెట్‌తో పాటు ఓవరాల్ జాతీయ రికార్డులను కూడా వైభవ్ తిరగరాశాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యంత పిన్న వయసులోనే అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన పురుష ఆటగాడిగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 36 ఏళ్ల నాటి రికార్డును ఈ బీహార్ కుర్రాడు బద్దలు కొట్టడం విశేషం. అయితే, తన తొలి మ్యాచ్ లో వైభవ్ సాధారణ ఆరంభాన్ని మాత్రమే అందుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ రెండో టీ20 మ్యాచ్‌లో 10 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 14 పరుగులు చేశాడు. ఈ చిన్న ఇన్నింగ్స్‌లో రెండు భారీ సిక్సర్లు బాది తన పవర్ ఏంటో చూపించినప్పటికీ, ఆ తర్వాత క్రీజ్ వదిలి ముందుకు వచ్చి షాట్ ఆడబోయి స్టంప్ అవుట్‌గా వెనుదిరిగాడు. భారత్ తరఫున టీ20ల్లో అరంగేట్రం చేసిన టాప్ 5 అత్యంత పిన్న వయస్కులు వీళ్లేభారత క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు అత్యంత తక్కువ వయసులోనే

# ఏటీఎం పిన్‌లో కేవలం నాలుగు నెంబర్లు మాత్రమే ఎందుకుంటాయి..?



బ్యాంక్ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీఒక్కరికీ తప్పనిసరిగా ఏటీఎం కార్డు అనేది ఉంటుంది. అత్యవసరంగా నగదు అవసరమైనప్పుడు సమీపంలోని ఏటీఎంలకు వెళ్లి సులువుగా డెబిట్ కార్డ్ ద్వారా విత్ డ్రా చేసుకుంటాం. ఇక బ్యాలెన్స్ చెకింగ్, నిధులు బదిలీ లాంటివి కూడా ఏటీఎం యంత్రాల ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఇక నగదు డిపాజిట్ చేసేందుకు ప్రత్యేక క్యాష్ డిపాజిట్ మిషన్లు ఉంటాయి. డెబిట్ కార్డు ఉపయోగించి మన అకౌంట్లో సులువుగా డబ్బులు జమ చేయవచ్చు. అయితే ఏటీఎం కార్డు పిన్ నెంబర్ చూస్తే కేవలం నాలుగు నెంబర్లు మాత్రమే ఉంటుంది. నాలుగు నెంబర్లు మాత్రమే ఉండటానికి రీజన్ ఏంటి? దీని వెనుక ఉన్న సీక్రెట్ ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం.

**ఏటీఎం ఎవరు అభివృద్ధి చేశారు..?**

స్కాట్లాండ్‌కు చెందిన జాన్ షెపర్డ్ బారన్ ప్రపంచంలో తొలిసారిగా ఏటీఎంను అభివృద్ధి చేశారు. 1967 జూన్ 27న లండన్‌లోని ఎన్‌ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న బార్‌క్లేస్ బ్యాంక్‌లో తొలి ఏటీఎంను తయారుచేశారు. ఒకరోజుబ్యాంకు మూసి ఉండటంతో ఆయన డబ్బులు తీసుకోలేకపోయారు. ఒకరోజు చాక్లెట్లు అమ్మే ఒక వెండింగ్ మెషీన్‌ను చూశారు. దీంతో అప్పుడు దాని తరహాలోనే పనిచేస్తే ఏటీఎం మెషీన్ ఆలోచన వచ్చింది. ఆ తర్వాత కొన్నిరోజులు కష్టపడి షెపర్డ్ బారన్ ాువీ మెషీన్ తయారుచేశాడు. ఆ తర్వాత సెక్యూరిటీ కోసం ఓ ్రా×చీ నెంబర్‌ను క్రియేట్ చేశాడు. షెపర్డ్ బారన్ సంఖ్యలు ఎంత ఎక్కువగా ఉంటే్రా×చీ అంత బలంగా ఉంటుందని అనుకున్నాడు. దీనిని గుర్తు పెట్టుకోవడం కష్టంగా ఉంటుంది గనుక మోసాలు జరగవని భావించాడు.

**నాలుగు అంకెల పిన్ నెంబర్ ఎందుకు..?**

ఒకరోజు తన భార్య కారోలిన్‌కు షెపర్డ్ బారన్ ఆరు అంకెల పిన్ నెంబర్ చెప్పాడు. కానీ ఆమె గుర్తించుకోలేకపోయింది. కేవలం నాలుగు అంకెలు మాత్రమే గుర్తుంచుకున్న ఆమె.. ఆ తర్వాత రెండు నెంబర్లను చెప్పలేకపోయింది. ఇది గమనించిన ఆయన.. పిన్ నంబర్‌ను 4 అంకెలుగా మార్చాడు. షెపర్డ్ బారన్ తీసుకున్న ఈ నిర్ణయం బ్యాంకింగ్ రంగానికి ఎంతో విలువైనదిగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ఏటీఎం యంత్రాలకు నాలుగు అంకెల పిన్ నెంబర్ ఉపయోగిస్తున్నారు. అయితే నాలుగు అంకెల పిన్ నెంబర్ వల్ల మోసాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ.. గుర్తుంచుకోవడానికి సులభంగా ఉంటుంది. అయితే ఏటీఎంలో మూడుసార్లు తప్పు పిన్ నమోదు చేస్తే ఆటోమేటిక్‌గా కార్డు బ్లాక్ అవుతుంది. అందువల్ల నాలుగు అంకెల పిన్ సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. నాలుగు అంకెల పిన్ నెంబర్ వెనుక ఉన్న అసలు రీజన్ ఇదేనని చెప్పవచ్చు.

# ఆదాయపు పన్ను సెక్షన్ 245 నోటీసు ఎందుకు వస్తుంది? మీ రీఫండ్ ఆగిపోతుందా?




మీకు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 245 కింద నోటీసు అందినట్లయితే మీరు తప్పనిసరిగా ఏదైనా తప్పు చేశారని దాని అర్థం కాదు. వాస్తవానికి గత ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను సర్దుబాటు చేయడానికి, ఆదాయపు పన్ను శాఖ మీ ప్రస్తుత సంవత్సరపు పన్ను వాపసు నుండి కొంత డబ్బును తగ్గించాలని కోరుకుంటోందని మాత్రమే ఈ సమాచారం సూచిస్తుంది. అందుకే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ నోటీసును ఎప్పుడు, ఎందుకు జారీ చేస్తారు? దానికి ఎలా స్పందించాలి అనే విషయాలను సిఏ సంతోష్ మిశ్రా సులభంగా వివరించారు.ఈ నోటీసు ఏమిటి? ఇది ఎందుకు వస్తుంది?

ప్రస్తుత అసెస్మెంట్ సంవత్సరానికి మీకు రీఫండ్ రాబోతోందని, కానీ అంతకుముందు ఏదేని ఆర్థిక సంవత్సరం నుండి మీకు చెల్లించని పన్ను బకాయిలు కూడా ఉన్నాయని డిపార్ట్‌మెంట్‌కు తెలిసినప్పుడు, సెక్షన్ 245 కింద ఈ నోటీసు జారీ చేస్తారు.సిఏ సంతోష్ మిశ్రా ఒక ఉదాహరణతో వివరిస్తున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను మీకు రూ. 12,000 రీఫండ్ రావాల్సి ఉందనుకుందాం . కానీ, 2022–23 ఆర్థిక సంవత్సరంలో ట్యాక్స్ క్రెడిట్స్‌లో తేడా రావడం వల్ల లేదా పన్ను చెల్లింపులో డిఫాల్ట్ అవ్వడం వల్ల, మీరు రూ. 8,000 పన్ను బకాయి పడ్డారు. అటువంటి సందర్భంలో ఈ బకాయి మొత్తాన్ని మీ రీఫండ్ నుండి తీసివేయడానికి డిపార్ట్‌మెంట్ సెక్షన్ 245 కింద ఒక ప్రతిపాదనను పంపుతుంది. ఫలితంగా మీకు రూ. 12,000కు బదులుగా కేవలం రూ. 4,000 నికర రీఫండ్ మాత్రమే లభిస్తుంది.అసలు బంగారం ధర ఇంకా తగ్గుతుందా? పెరుగుతుందా? తాజా రేట్ల వివరాలుఅలాగే ఈ సర్దుబాటు చేసే ముందు మీకు ముందుగానే తెలియజేయడం శాఖకు తప్పనిసరి. సాధారణంగా పన్ను చెల్లింపుదారులు ఈ నోటీసు అందిన 30 రోజులలోపు స్పందించాల్సి ఉంటుంది. ఈ వ్యవధిలోగా ఎటువంటి స్పందన రాకపోతే శాఖ ఎటువంటి ఆటంకం లేకుండా మీ వాపసు మొత్తాన్ని సర్దుబాటు చేయగలదని అన్నారు.మీ బకాయి పన్నును ఎక్కడ తనిఖీ చేసుకోవాలి?

మీరు ఎంత పన్ను చెల్లించాలో తెలుసుకోవాలనుకుంటే, పూర్తి సమాచారం ఆదాయపు పన్ను ఇ–ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది.ముందుగా పోర్టల్‌లో మీ ఖాతాకు లాగిన్ అవ్వండి. ఆ తర్వాత, 'పెండింగ్ యాక్షన్స్' ఎంపికకు వెళ్లండి.

'బకాయి ఉన్న డిమాండ్‌కు ప్రతిస్పందన'పై క్లిక్ చేయండి. మీకు బకాయి ఉన్న అన్ని పన్ను డిమాండ్‌ల జాబితా కనిపిస్తుంది.

ఇక్కడ నుండి మీరు పాత, కొత్త సెక్షన్ 245 నోటీసులను చూడవచ్చు లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# బంగారం ధరల్లో ఊహించని మార్పులు



గత కొంత కాలం నుంచి బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో దూసుకెళ్లిన పసిడి ధరలు.. తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇరాన్ -- అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులతో బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇదిలాఉంటే.. శనివారం ఒక్కరోజే పది గ్రాముల స్వచ్ఛమైన బంగారంపై రూ.760 మేర ధర పెరిగింది. జులై 19 ఆదివారం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ.1,43,290 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాముల ధర రూ.1,31,350 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,30,000 లు గా కొనసాగుతోంది.

అయితే.. ప్రాంతా వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,35,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,43,440, 22 క్యారెట్ల ధర రూ.1,31,450 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల ధర రూ.1,31,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.143,290, 22 క్యారెట్ల ధర రూ.1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,35,000 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,43,290, 22 క్యారెట్ల ధర రూ.1,31,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,30,000 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# చరణ్ సినిమా కోసం సుకుమార్ మాస్టర్ ప్లాన్.



రామ్ చరణ్ ఇటీవల నటించిన పెద్ది సినిమా భారీ వసూళ్లతో సక్సెస్ అందుకుంది. దీంతో సుకుమార్ డైరెక్షన్‌లో రానున్న చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ క్రమంలో కథను మలుపు తిప్పే ఒక ప్రత్యేకమైన పాత్ర కోసం చిత్ర యూనిట్ స్టార్ హీరోయిన్‌ను సంప్రదించినట్టు వార్తలు వస్తున్నాయి.భారీ అంచనాలుచిత్ర పరిశ్రమలో కొన్ని కాంబినేషన్లకు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. గతంలో టాలీవుడ్‌ను షేక్ చేసిన 'రంగస్థలం' కాంబో రామ్ చరణ్, సుకుమార్ మళ్లీ కలిసి సినిమా చేస్తున్న 'ఆర్‌సీ17'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సుకుమార్ సినిమాల్లోని క్యారెక్టరైజేషన్లు ఎంత బలంగా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కేవలం హీరో హీరోయిన్ల క్యారెక్టర్లకే పరిమితం కాకుండా, కథను నడిపించే ఇతర పాత్రలను కూడా ఎంతో పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దుతారు. ఇప్పుడు 'ఆర్‌సీ17' విషయంలోనూ అదే మేజిక్ చేస్తారని అభిమానులు భావిస్తున్నారు.పవర్‌ఫుల్ రోల్‌లో..ప్రస్తుతం సినీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో ఒక కీలకమైన, కథను మలుపు తిప్పే పాత్ర కోసం లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. ఇందులో ఆమె సాధారణ పాత్రలో కాకుండా, విలక్షణమైన శైలితో పవర్‌ఫుల్ రోల్‌లో మెరవనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయినట్లు, దర్శకుడు సుకుమార్ చివరి మార్పుల కోసం అమెరికా వెళ్లినట్లు ఇండస్ట్రీ టాక్. కథలో నయనతార పాత్ర చిత్రణ అద్భుతంగా కుదిరిందని, అందుకే ఆమె అయితేనే ఆ క్యారెక్టర్‌కు పూర్తి న్యాయం జరుగుతుందని చిత్ర బృందం భావిస్తోందట.మెగాస్టార్ తర్వాత..ఇటీవల మెగాస్టార్ చిరంజీవి సరసన నటించి భారీ విజయాన్ని అందుకున్న నయనతార, ఇప్పుడు కొడుకు రామ్ చరణ్ చిత్రంలో ఒక ప్రత్యేక పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఈ సినిమా రేంజ్ పాన్-ఇండియా స్థాయికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. నయనతార కేవలం గ్లామర్ పాత్రల వైపు మొగ్గు చూపరు. కథలో ప్రాధాన్యత ఉండి, తన నటనకు స్కోప్ ఉంటేనే ప్రాజెక్టులకు ఓకే చెప్తారు.

# త్రిష ఆ పని చేస్తే సినిమా సూపర్ హిట్టే.



స్టార్ హీరోయిన్ త్రిష సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ హీరోస్ బ్లాక్ బస్టర్ మూవీస్‌లో ఆమె భాగం కావడమే ఇందుకు కారణం. ఇందుకు సంబంధించి ఓ అభిమాని చేసిన పోస్ట్ వైరల్ కాగా... దాన్ని త్రిష కూడా తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. వివరాల్లోకి వెళితే.. సూర్య హీరోగా నటించిన కరుప్పు (తెలుగులో వీరభద్రుడు) సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. మే 15న రిలీజైన ఈ సినిమా ఇప్పటకే రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. అంతేకాదు సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అంతకు ముందు స్టార్ హీరోస్ అజిత్, విజయ్ ల కెరీర్‌లోనేనే అత్యధిక వసూళు సాధించిన మూవీస్‌లో త్రిషనే హీరోయిన్ గా చేసింది. విజయ్, త్రిషల కాంబినేషన్ లో వచ్చిన లియో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించింది. ఇప్పటివరకు విజయ్ కెరీర్ లోనే ఇదే బిగ్గెస్ట్ హిట్. అలాగే అజిత్, త్రిషలు హీరో, హీరోయిన్లుగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ కూడా భారీ వసూళ్లను రాబట్టింది. ఇది కూడా అజిత్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్. ఇప్పుడు కరుప్పు కూడా సూర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇందులో లాయర్‌గా ప్రీతి పాత్రలో త్రిష మెప్పించింది..

# సాయి పల్లవి ఆ సూపర్ హిట్ సినిమాను మిస్ చేసుకుందా



లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి.. ఈ అందాల భామలు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రేజే వేరు. స్టార్ హీరోలకు సమానంగా ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది సాయి పల్లవి. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. స్కిన్ షోకు దూరంగా ఉంటూ ప్రేక్షకుల మనసులను దోచేసింది సాయి పల్లవి. ఇప్పుడున్న హీరోయిన్స్ అందరూ గ్లామర్ షోతో ఆకట్టుకుంటున్నారు.. కానీ సాయి పల్లవి అలాంటి వాటి జోలికి పోకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కుర్రాలందరూ సాయి పల్లవి లాంటి లవర్ మనకు ఉండాలని అనుకుంటుంటారు. మలయాళం ప్రేమమ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఫస్ట్ మూవీతోనే ఓ రేంజ్ ఫాలోయింగ్ సంపాదించుకుంది.అంతకు ముందు పలు చిత్రాల్లో సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. తెలుగుతో పాటు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది సాయి పల్లవి. తెలుగులో చివరగా తండేల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామ.. ఇప్పుడు హిందీలో రామాయణం చిత్రంలో నటిస్తుంది. ఇందులో రణభీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా.. సీత పాహిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది సాయి తలో సాయి పల్లవి కనిపించనుంది.ఇదిలా ఉంటే సాయి పల్లవి ఓ క్రేజీ సినిమా ఆఫర్ ను మిస్ చేసుకుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఆ సినిమా ఎదో కాదు విజయ్ దేవరకొండ హీరోగా నటించిన డియర్ కామ్రేడ్. విజయ్, రష్మిక జంటగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా చాలా మంది ఫేవరెట్ మూవీ. అయితే ఈ సినిమాలో ముందుగా హీరోయిన్ గా సాయి పల్లవిని ఎంపిక చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# జాతీయ అవార్డుల్లో మెరిసిన తెలుగు సినిమా.




జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా మెరిసింది. ఏకంగా 7 అవార్డులను సాధించింది. ఈ ఏడాది జాతీయ స్థాయిలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ తన సత్తా చాటుతూ పలు విభాగాలలో అవార్డులను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ విజేతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో తెలుగు సినిమా ఇంత అద్భుతంగా రాణించడం చూడటం ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన ట్వీట్ చేశారు. "72వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు. జాతీయ వేదికపై తెలుగు సినిమా ఇంత అద్భుతంగా రాణించడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందంటూ" ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. చిత్రాల వారీగా అవార్డులు గెలుచుకున్న టీమ్స్ అందరినీ ఆయన పేరుపేరునా అభినందించారు.ఎన్టీఆర్ అభినందనలు అందుకున్న చిత్రాలు ఇవే.బెస్ట్ పాపులర్ మూవీ అవార్డు గెలుచుకున్న కల్కి 2898 ఎడి చిత్రానికి గానూ దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్, చిత్ర బృందానికి తారక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. పుష్ప 2 చిత్రానికి గాను క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, చిత్ర బృందానికి ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చిత్రానికి సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును దక్కించుకున్నారు. చిన్న చిత్రంగా వచ్చి పెద్ద విజయం సాధించిన కమిటీ కుర్రోళు సినిమా నిర్మించిన నిహారిక కొణిదెల, దర్శకుడు యదు వంశీలతో పాటు పూర్తి చిత్ర యూనిట్‌కు తారక్ శుభాకాంక్షలు అందజేశారు. ఈ చిత్రం ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. ఫీల్ గుడ్ ఎమోషన్స్‌తో అలరించిన 35 చిన్న కథ కాదు చిత్ర బృందం కూడా జాతీయ స్థాయిలో రెండు అవార్డులను గెలుచుకోవడంపై ఎన్టీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.వెంకీ అట్లూరికి స్పెషల్ విషెస్

# అమ్మ పాదాలను బంగారంతో చేయించి పెట్టుకున్న ఏకైక హీరో.



నటుడు నరేశ్, తన తల్లి, తెలుగు సినిమా చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ నటి, దర్శకురాలు విజయ నిర్మల స్మృతిని శాశ్వతంగా నిలిపి ఉంచేందుకు ఒక అపురూపమైన కార్యాన్ని చేపట్టారు. ఆమె మరణానంతరం, తన మిత్రుడు వికాస్ ఇచ్చిన ఆలోచన మేరకు, ఆమె పాదాల మౌల్డ్‌ను సేకరించి బంగారంతో తయారు చేయించారు. ఈ బంగారు పాదాలను తన ఇంట్లో ప్రత్యేకంగా ప్రతిష్ఠించి, నిత్యం పూజిస్తూ, తల్లికి తన ప్రేమను, కృతజ్ఞతను చాటుకుంటున్నారు. నరేశ్ దృష్టిలో ఇవి కేవలం జ్ఞాపకాలు కావు, తన జీవితానికి రెండు బలమైన స్తంభాలు అని అన్నారు. వాటిని ప్రతి ఉదయం దర్శించడం వల్ల తనకు అపరిమితమైన ధైర్యం, ప్రేరణ లభిస్తాయని ఆయన అన్నారు. విజయ నిర్మల కేవలం తన పాదాల ద్వారానే కాకుండా, ఆమె జీవించిన విధానం ద్వారా, ఆమె అలవాట్లు, ఆకాంక్షల ద్వారా కూడా తన ఇంట్లోనే నిత్యం సజీవంగా ఉన్నారని నరేశ్ బలంగా నమ్ముతున్నాని అన్నారు. తన తల్లికి ఇష్టమైన పిల్లితో.. ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం కూడా ఆ పిల్లి ఆమె ఫోటో కింద పడుకుంటూ, ఆమె గ్లాసులో నీరు తాగేదని, చివరికి మరణించిన తర్వాత ఆమె విగ్రహం వెనుకనే పూడ్చి పెట్టామని నరేశ్ వెల్లడించారు. ఈ అనుభవాలు ఆమె స్ఫూర్తి ఇంట్లో నిండి ఉందని నరేశ్ నమ్మకాన్ని బలపరుస్తాయని తెలిపారు. విజయ నిర్మల కేవలం తన పాదాల ద్వారానే కాకుండా, ఆమె జీవించిన విధానం ద్వారా, ఆమె అలవాట్లు, ఆకాంక్షల ద్వారా కూడా తన ఇంట్లోనే నిత్యం సజీవంగా ఉన్నారని నరేశ్ బలంగా నమ్ముతున్నాని అన్నారు. తన తల్లికి ఇష్టమైన పిల్లితో.. ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం కూడా ఆ పిల్లి ఆమె ఫోటో కింద పడుకుంటూ, ఆమె గ్లాసులో నీరు తాగేదని, చివరికి మరణించిన తర్వాత ఆమె విగ్రహం వెనుకనే పూడ్చి పెట్టామని నరేశ్ వెల్లడించారు. ఈ అనుభవాలు ఆమె స్ఫూర్తి ఇంట్లో నిండి ఉందని నరేశ్ నమ్మకాన్ని బలపరుస్తాయని తెలిపారు. అందుకే, తన తల్లి జీవించి ఉన్నప్పుడు ఆచరించిన దినచర్యను ఇప్పటికీ అదే విధంగా కొనసాగిస్తున్నానని అన్నారు. ప్రతిరోజూ ఉదయం ఆమెకు బెడ్ కాఫీ, అల్పాహారం (చెన్న మసాలా, పూరి, ఉప్మా వంటివి), మధ్యాహ్న భోజనం, సాయంత్రం కాఫీ, రాత్రి భోజనం ఆమెకు ఇష్టమైన మెనూ ప్రకారమే సిద్ధం చేస్తారు. ఇంట్లో ఆమె వాడిన వస్తువులు, అలంకరణలలో ఎలాంటి మార్పు చేయలేదని, ఆమెకు ఎంతో నచ్చిన మహేశ్ బాబు ఫోటోను కూడా ఆమె సూచన మేరకు అలాగే ఉంచారని నరేశ్ వివరించారు.

# సినిమా ఇండస్ట్రీలో అతనే నా ఫ్రెండ్.. వచ్చే జన్మలో అలా పుట్టాలని ఉంది



ప్రముఖ నటుడు సయాజీ షిండే ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. ఒకప్పుడు ఆయన సినిమాలు వరుసగా విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకునేవి. ఈ మధ్యకాలంలో ఆయన పెద్దగా కనిపించడం లేదు. తెలుగుతో పాటు మరాఠి సినిమాల్లోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సాయాజీ షిండే. కాగా గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన సినీ జీవితం, వ్యక్తిగత జీవితం, రాఖీ సినిమా అనుభవాలతో పాటు అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. హాస్యనటుడు అలీతో తనకున్న సన్నిహిత అనుబంధాన్ని వివరిస్తూ, ఇద్దరి పోరాటాలు, జీవిత అనుభవాలు, కష్టతరమైన రోజులు, ప్రస్తుతం పొందిన స్థానం గురించి తరచుగా మాట్లాడుకునేవారమని తెలిపారు. అలీతో తన కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఎప్పుడూ నచ్చేదని షిండే పేర్కొన్నారు.సినీ పరిశ్రమలో పదేళ్లుగా తన పద్ధతుల్లో ఎటువంటి మార్పు రాలేదని సయాజీ షిండే తెలిపారు. ఆయన పనిపైనే పూర్తి ఏకాగ్రతతో ఉంటారని, పార్టీలు, గ్రూపులకు దూరంగా ఉంటారని చెప్పారు. వందకు పైగా చిత్రాలలో నటించినా, ప్రతి షూటింగ్‌లో ఒక విద్యార్థిలా డైరెక్టర్‌ను సన్నివేశం గురించి అడిగి, అసిస్టెంట్‌తో మాట్లాడి, పెన్, ప్యాడ్‌తో డైలాగులు రాసుకుని, వాటిపై పని చేస్తానని వెల్లడించారు. ఇది తన నిబద్ధతకు నిదర్శనమని, దీనివల్లే తాను ఎక్కువ సినిమాల్లో నటించగలిగానని తెలిపారు. సయాజీ షిండే

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com